


## సాధారణ తనిఖీల్లో భాగంగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పి.ప్రశాంతి

**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**గురువారం సాయంత్రం తాళ్లపూడి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పి.ప్రశాంతి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి కార్యాలయ రికార్డులను పరిశీలించారు. కార్యాలయ పరిధిలో మ్యూటేషన్ కు చెందిన రెండు దరఖాస్తులు పెండింగుకు సంబంధించిన వివరాలు పరిశీలించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి సకాలంలో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ – మీకోసం ద్వారా వస్తున్న ఆర్జీల పరిష్కార స్థాయిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛతా హి సేవా – 2024 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు వరకూ మూడు కీలక అంశాలతో ప్రజల్లోకి తీసుకుని వెళ్ళే క్రమంలో మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల, అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. వినాయక మండపాలు గురించి అడిగి తెలుసుకున్నారు. గోదావరి వడి ఎక్కువ ఉన్నందున, గోదావరి గట్టుల వద్ద సిబ్బందిని పెట్టమని తెలిపారు. హెచ్చరిక నోటీసులు పెట్టినట్టు తహసీల్దార్ తెలియజేసారు. కార్యాలయం చుట్టూ ఉన్న వీధి దీపాలు పని చేస్తున్నాయో లేదో అడిగిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భనలో తహసిల్దార్ బి.రవీంద్రనాథ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



## వరద ప్రాంతాల్లో నష్టపోయిన రైతుల ఋణాలను
# రీషెడ్యూల్ చెయ్యాలి: కలెక్టర్

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 12 : వరద ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు రుణాలను రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో వరద ప్రభాత ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు ఋణాలను రీ షెడ్యూల్ చేసి, రైతులు, కౌలు రైతులకు క్రాపు ఋణాలు మంజూరుపై యుబిఐ, నా బార్డు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర డిసిసి బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండు పర్యాయములు వచ్చిన అధిక వర్షాలు, వరదలు వలన పశ్చిమగోదావరి జిల్లాలో జూన్ మాసంలో 94 గ్రామాల్లో 5,297.32 హెక్టార్లు 9,918 రైతులు నష్టపోయారన్నారు. జూలై, ఆగస్టు మాసంలో 122 గ్రామాల్లో 3,454.89 హెక్టార్లు 6,050 రైతుల నష్టపోయారని, హార్టికల్చరు 238 హెక్టార్లు 963 రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులందరికీ ఋణాలు రెండు సంవత్సరములు నిలుపుదల చేసి, రైతులు, కౌలు రైతులకు క్రాపు లోన్లు విరివిగా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. కొత్తగా జాయింటు లైబిలిటీ, జెయల్జి గ్రూపు ఏర్పాటు చేసి గ్రూపు హామీ మీద కూడా ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశుసంబంధిత పికెసిసి ఋణాలు కూడా వారి అర్హత ప్రకారం ఆలస్యం చేయకుండా పాడి పరిశ్రమ రైతులకు ఋణాలు మంజూరు చేసి ఆదుకోవాలని బ్యాంకర్లను కలెక్టర్ నాగరాణి కోరారు.బ్యాంకర్ల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, యుబిఐ రీజనల్ హెడ్ టి.సంగీత కుమారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాదు, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వేంకటేశ్వర రావు, జిల్లా పశుసవర్ధక శాఖ అధికారి డా.కె మురళీ కృష్ణ, డియార్డీఏ పిడి యం.యస్.యస్. వేణు గోపాల్, జిల్లా పరిశ్రమలు శాఖ అధికారి యు.మంగపతి రావు, వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

### - పాల్గొన్న కలెక్టర్, కమిషనర్




**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్12 :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ వీక్షణ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 02 వరకు చేపట్టే స్వచ్ఛతా హి సేవా–2024 కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలని, భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా నిర్వహించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టి, మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, చెత్త నిల్వ లేకుండా చూడటం, బాగా పని చేస్తున్న కార్మికులను గుర్తించి అక్టోబర్ రెండో తేదీన అవార్డులు ప్రదానం చేయడం, స్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలపై ఆయన ఈ సందర్భంగా జిల్లాల కలెక్టర్లుకు దిశా నిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ కాకినాడ ఎంహెచ్ఓ డా. పృద్విచరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# చిరుత ఆచూకీ కోసం ధర్మల్ డ్రోన్ కెమెరాలు

**రాజమహేంద్రవరం, పెన్‌పవర్, సెప్టెంబర్ 12:** గత ఆరు రోజులుగా రాజమహేంద్రవరం రిజర్వ్ ఫారెస్ట్ లోకి వచ్చిన చిరుత పులి జాడను తెలుసుకునేందుకు ధర్మల్ డ్రోన్ కెమెరాల సహాయంతో రంగంలోకి దిగినట్లు డిపిఓ భరణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు చిరుత జడలు తెలుసుకునేందుకు ట్రాప్ కెమెరాలు బోన్ లను ఏర్పాటు చేశామన్నారు. అత్యధునాతన ధర్మల్ డ్రోన్ కెమెరా ద్వారా చిరుత జాడను త్వరగా పసిగట్ట వచ్చని ఆమె పేర్కొన్నారు. గురువారం చిరుత యొక్క కాలి ముద్రలు లభించాయని, అనంతరం చిరుత కూడా ధర్మల్ డ్రోన్ కెమెరా గుర్తించిందన్నారు. చిరుత రిజర్వు ఫారెస్ట్ లోనే ఉందని అన్నారు.

**రిజర్వ్ ఫారెస్ట్ ఆనుకుని వ్యాపార లావాదేవీలు చేయొద్దు....**



లాల చెరువు దివాను చెరువు మధ్యనున్న రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో హైవేపై ఎటువంటి వ్యాపార లావాదేవీలు నిర్వహించవద్దని, సుదూర ప్రాంతాల నుండి వస్తున్న



వాహనాలు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాల్లో నిలుపు చేయరాదని డిపిఓ భరణి పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు గమనిస్తూ వెళ్లాలన్నారు.




# పారదర్శకంగా వరద నష్టం గణన ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 12 :** భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా దెబ్బతిన్న గృహాలు, వ్యవసాయ, ఉద్యాన పంటల గణన ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి భారీ వర్షాలు, ఏలేరు ప్రాజెక్టు ప్రభావిత మండలాల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. దెబ్బతిన్న గృహాలు, వ్యవసాయ ఉద్యాన పంటల గణనకు అనుసరించాల్సిన విధి విధానాలు, వరద ప్రభావిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించి, దిశా నిర్దేశం చేశారు. వరదల సమయంలో జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోని అధికారులు సమర్ధవంతంగా సేవలు అందించారని ప్రత్యేకంగా పిఠాపురం, గొల్లప్రోలు, యూ. కొత్తపల్లి, కిర్లంపూడి మండలాల అధికారులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా జిల్లాలోని చాలా ప్రాంతాలు ముంపు ప్రభావానికి గురైయ్యాయాన్నారు. చాలా ప్రాంతాల్లో వరద నీరు తగ్గుముఖం పట్టి, ఇప్పుడిప్పుడే యధాస్థితికి చేరుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న గృహాలు, వ్యవసాయ ఉద్యాన పంటల గణన ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. భారీ వర్షాలు, వరద కారణంగా ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులకు పడ్డారని వారందరికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా మానవత దృక్పథంతో అధికారులు వివరాలు సేకరించాలన్నారు. సేకరించిన వివరాలను సక్రమంగా ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితుల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సరుకుల నాణ్యతను సరిచూసుకొని లబ్దిదారులు ఒక్కరు కూడా తప్పిపోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద నీరు తగ్గిన గ్రామాలను యథాస్థితికి తీసుకువచ్చేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం కింద జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు తెలియజేసారు.జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్‌రావు, ఇతరఅధికారులు తదితరు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసిన నీరభ్ కుమార్





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,సెప్టెంబర్ 12 :** స్వచ్ఛత హి సేవ కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్చు చేసుకోవా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివిధ జిల్లాల కలెక్టర్లు ఆర్డబ్ల్యూఎస్,వైద్య ఆరోగ్య, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 14 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించ నున్న పదవ విడత స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణ గూర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరిం చుకొని ఈ పక్షోత్సవాలలో విధి నిర్వహణలో విశేష ప్రతి భ కనబరిచిన అధికారు లకు కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సత్కరిం చాల న్నారు కేంద్ర పంచాయ తీరాజ్ మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల ప్రకారం స్వచ్ఛత హీ సేవ కార్యక్ర మాలను ఈనెల 14వ తేదీన కార్యక్రమాన్ని ప్రారంభించాలని మరియు 14 వ తేదీ నుండి 17వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్ర మా లు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపు లు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈనెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద మున్సి పల్, గ్రామ స్థాయి లో, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను మొదలు పెట్టి శ్రమదానం కార్యక్రమాలు చేపటాలన్నారు స్వచ్ఛ మైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యం గా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు దుకాణాల సముదాయం చుట్టు పక్కల శ్రమదానం చేసి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర సామగ్రిని డంపింగ్ యార్డుకు తరలించాల న్నారు. సంక్షేమ పథకాల నిర్వహణలో సంతృ ప్తి చెందేవిధానం మాదిరిగా పారిశుద్ధ్య కార్మి కుల భద్రత, శ్రేయస్సును పెంచడానికి, వారికి సామాజిక రక్షణకు ఈ పక్షోత్సవాలు దోహదపడ తాయ న్నారు. వినూత్నమై న, ప్రత్యేకమైన అవగాహన పద్ధతులతో చెత్తకు వ్యతిరేకం గా ప్రతి ఒక్కరూ పోరాడుతుం డటంతో ఈ పక్షం రోజుల్లో స్వచ్ఛత మరింతగా మెరుగు పడుతుందన్నారు.స్వచ్ఛంద, శ్రమదానం స్ఫూర్తి తో బస్టాం డ్లు, రైల్వేస్టేషన్ లు, బీచ్ లు, పర్యాటక ప్రదేశాలు చారిత్రక కట్టడాలు, వారసత్వ ప్రదేశా లు, నదీ తీరాలు, ఘాట్లు, మురుగు కాలువలు, నాలాలు వంటి కార్యాల యాలు, బహిరంగ ప్రదేశాల్లో అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్తను తొలగించడం, వారసత్వ వ్యర్థాలను తొలగిం చడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ ను పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది పౌరుల భాగస్వామ్యాన్ని సమీకరించాలని ఈ పక్షోత్స వం లక్ష్యంగా పెట్టుకుందన్నా రు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పౌరుల జీవన విధానంలో కూడా స్వచ్ఛత ఒక మౌలిక విధానంగా మారా ల్సిన అవసరం ఉంద న్నారు. నగరాలు పట్టణాలు గ్రామా లను పరిశుభ్రంగా ఉంచుకో వాలనే లక్ష్యంతో స్వచ్ఛత హి సేవా పక్షోత్స వాలను ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం ద్వారా స్వచ్ఛ త కోసం మనల్ని మనం అంకి తం చేసుకోవాలన్నారు. రెండువారాలపాటు చాలా చురుగ్గా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ విషయమై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈలు మరియు సంబంధిత అధికారులు గ్రామ స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛత హి సేవ నిర్వహణ లో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, వ్యక్తిగత ఆసక్తితో ఈ కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా శాఖలు కార్యక్రమాలు నిర్వహించి ఆయాఫోటోలను వాట్సాప్ గ్రూపులు నిర్దేశిత యాప్ ద్వారా సమర్పించాల న్నారు. సఫారీ కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించాల న్నారు. క్షేత్రస్థాయిలో పారిశు ద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ప్రక్రియను, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవో లు పూర్తిగా పర్యవేక్షించాలని సూచించారూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్యలు దోమల నివారణ చర్యలతో పాటు పారిశుధ్యం, హానికర వ్యర్థాలు మూలంగా ప్రబలే వ్యాధులు, ఆరోగ్య భద్రతపై అవగాహనను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అడ్మిన్ ఎస్పీ కె వి ఆర్ పి బీ ప్రసాద్, జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, ఆర్డబ్ల్యూ ఎస్ఎస్సి సురేంద్రబాబు, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులచే ప్రత్యేక పూజ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** గణపతి నవరాత్రి వేడుకల సందర్భంగా యాగర్లపల్లిలో స్థానిక విద్యార్థులచే ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన మల్యాల మహదేవ్ కుమార్ రేణుక దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీ .మోషి పిఠాపురం వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచా ర్యులు చేతుల మీదుగా పిల్లలకు ప్యాడ్స్ పెన్నులు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం గంటలకు నిమజ్జన జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజు . వినయ్. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా తుప్పలు- వాహనదారులకు తప్పని తిప్పలు.





**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్12:**మండలంలోని పోతవరం నుండి గోకవరం వెళ్ళే ప్రధాన రహదారికి,దామన్నపల్లి నుండి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారికి,ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.రహదారి వెడల్పుగా ఉన్నా తుప్పలు పెరిగి పోవటం వలన ఇరుకుగా తయారై రోడ్డు చిన్నదిగా ఉంది. దీనితో వాహన చోదకులు నిత్యం ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు.దీనికి తోడు అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ అవి కూడా తుప్పలలో కలిసిపోయి మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదాన్ని గ్రహించలేక పోతున్నారు.ప్రతీ ఏడాదీ వర్షాలకు రహదారి కోతకు గురై రోడ్డు మధ్యలో రంధ్రాలు ఏర్పడి ప్రయాణానికి ఆటంకంగా ఉంటుంది.ప్రజా ప్రతినిధులు,అధికారులు నిత్యం ఇదే రహదారిపై ప్రయాణిస్తూ ఏమీ పట్టనట్లు ఉన్నారనే విమర్శలూ ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత ఆర్.అండ్.బి అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## మానవత దాతృత్వం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**స్థానిక కొండయ్య చెరువు దగ్గర ఉన్న లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ స్కూల్ కు మానవత స్వచ్ఛంద సంస్థ తన దాతృత్వాన్ని అనుభవించింది. ఆ పాఠశాలకు అవసరమైన 12లీటర్ల రైస్ కుక్కర్, రైస్ కంటైనర్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పచ్చవెంకటేశ్వరరావు, ఆంజనేయ స్వామి, యెగ్గిన శరత్ హరి కుమార్, పాండురంగారావు, సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, గురుమూర్తి పాల్గొన్నారు.

## ముదునూరులో బిజెపి సభ్యత్వ నమోదు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** పెంటపాడు మండలం ముదునూరులో బిజెపి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనికి బిజెపి పెంటపాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్ అధ్యక్షత వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, మండల ఇంచార్జి నరిసే సోమేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని, అత్యధిక సభ్యత్వం చేయించాలని కోరారు. అలాగే పార్టీలోని క్రియాశీల సభ్యులు ప్రతి ఒక్కరూ వందమందికి తగ్గకుండా సభ్యత్వం చేయాలని కోరారు. అలాగే మండలంలోని ప్రతి బూత్ లో 200 మంది సభ్యులు తగ్గకుండా సాధారణ సభ్యత్వం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, మండల పూర్వపు అధ్యక్షులు పసుపులేటి అమ్మిరాజు, ఇమ్మంది శ్రీనివాస్, ఆరాద్యుల అంజి, యువమోర్చా నాయకులు దత్తు వెంకటేష్ రాజా బాలాజీ పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి ,బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం: సిడిపిఓ ఇందిర





## తల్లి ముర్రు పాలే బిడ్డకు అమృతం

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**పౌష్టికాహారం సమతుల్య ఆహారంతోనే తల్లి, బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్.ఇందిర పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం పోడూరు మండలంలో పోడూరు కొత్తపేట అంగన్వాడి కేంద్రం, వేడంగి పాలెం అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఓ ఇందిరా హాజరై గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలకు తల్లిపాలు శ్రేష్టత, ముర్రుపాలు ఆవశ్యకత పౌష్టికాహారం తీసుకోవడంలో కలిగే ప్రయోజనాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను సవివరంగా తెలియజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార కిట్లను సరుకులను తప్పనిసరిగా తీసుకోవాలని గర్భిణీలకు బాలింతలకు సూచించారు. బిడ్డ పుట్టిన గంటలోపు మురుపాలను బిడ్డకు అందించడం ద్వారా నిరోధక శక్తి వృద్ధి చెంది రోగాలను దూరం చేయవచ్చు అన్నారు. ప్రతిరోజు ఆహారంలో పప్పు ఆకుకూర, పాలు, గుడ్డు ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా బిపి, మధుమేహం, హిమగ్రోబిన్, బరువు నన్ను గుర్తించి తేడా ఆధారంగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కె మోహన్ రాణి, అంగన్వాడి కార్యకర్తలు కే.కనకదుర్గ, డి. భాగ్యలక్ష్మి , ఆయా నాగలక్ష్మి, దానికి మహిళలు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, పాల్గొన్నారు పాల్గొన్నారు

# చేంజెస్ ఆధ్వర్యంలో పండూరులోమీకు తెలుసా.? ఐఇసి క్యాంపెయిన్ 2024

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 12 :**కాకినాడ జిల్లా పండూరు చెరువు గట్టు హాట్స్పాట్ నందు మీకు తెలుసా..? ఐ ఇ సి క్యాంపెయిన్ 2024 భాగంగా కాకినాడ చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో హైరిస్క్ ఏరియాలో లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన ఏవిధంగా పెంపొందించుకోవాలో అనే అంశాలపై ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతైనా ఉంది అని ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని వివరించడం జరిగింది.హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది నివారణ మార్గాలు, హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలు నివృత్తి చేస్తూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి ఉన్న చికిత్స విధానాలు హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో తెలుసుకోవడానికి ఉన్న నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్1097 గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ ఇ సి క్యాంపెయిన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి పండూరు చెరువు గట్టు చేంజెస్ కమ్యూనిటీ సభ్యులు ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గాభవాని చేంజెస్ స్టాఫ్ సుశీల,సరోజ, గాయత్రి పాల్గొనడం జరిగింది.



# కొత్త రుణాల కల్పనకు ఉదారంగా ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి





**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 12 :**ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు రుణాల రిషెడ్యూలింగ్, కొత్త రుణాల కల్పనకు ఉదారంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బ్యాంకుల అధికారులను కోరారు.గురువారం ఉదయం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గత నెల 30వ తేదీ నుండి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, అనంతరం ఎదురైన వరద ముంపు పరిస్థితులను కమీటీ సమీక్షించింది. వరదల కారణంగా కిర్లంపూడి, జగ్గంపేట, పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, పెదపూడి, తాళ్లరేవు మండలాల్లో సుమారు 18 వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 82 హెక్టార్లలో హార్టికల్చర్ పంటలు, 32 హెక్టార్లల్లో చేపల చెరువులు ప్రభావితమైయ్యాని, జరిగిన నష్టాలను ప్రకృతి వైపరీత్యంగా ప్రకటిస్తూ ఈ మేరకు నివేదికలను రాష్ట్ర స్థాయి కమిటీకి, ప్రభుత్వానికి సమర్పించేందుకు జిల్లా కమిటీ నిర్ణయం గైకొంది. అలాగే ప్రకృతి వైపరీత్యం దృష్ట్యా రాష్ట్ర కమిటీ, ప్రభుత్వం గైకొనే విధాన నిర్ణయానికి అనుగుణంగా నష్టపోయిన రైతులకు పంట రుణాలు రిషెడ్యూలింగ్, కొత్త రుణాల కల్పన చేపట్టాలని కమిటీ నిర్ణయించింది. వరదల కారణంగా పంటలు, ఇతర రంగాలకు వాటిల్లిన నష్టాల గణన రేపటి నుండి ప్రారంభమౌతుందని, జిల్లాలో రైతులకు ఎదురైన విపత్తు దృష్ట్యా కష్టకాలంలో వారిని ఆదుకునేందుకు ఉదారంగా రుణాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ డా.తిప్పేనాయక్, కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం సాయి మనోహర్, ఎల్డిఎం సిహెచ్ఎస్వి ప్రసాద్, నాబార్డు ఎజియం వై.సోమునాయుడు, వివిధ బ్యాంకుల కో ఆర్డినేటర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొవ్వూరు ఐసిడిఎస్ పరిధిలో 12 ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

### -సిడిపివో ఎమ్.మమ్మీ



**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకము కొవ్వూరు నందు 12 అంగన్వాడీ కేంద్రములలో ఖాళీగా ఉన్న 12 అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవని కొవ్వూరు శిశు అభివృద్ధి పథక అధికారిణి డి.మమ్మీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఏ అంగన్వాడీ కేంద్రమునకు, సహాయకురాలు పోస్టునకు ధరఖాస్తు చేయుచున్నది దరఖాస్తులో స్పష్టముగా ఉండవలెనని అన్నారు.

అంగన్వాడీ హెల్పరు(ఆయా), ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రము, రిజర్వేషన్ కేటగిరి వివరాలు తెలియ చేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు కావాల్సిన అర్హతలు, స్థానికులైన వివాహిత మహిళలు మాత్రమే అర్హులు, కనీస విద్యార్హత 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెనని తెలిపారు. అదనపు విద్యార్హతలకు ప్రాముఖ్యత ఇవ్వబడదని అన్నారు. ఈ సంవత్సరం జులై 1 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండవలెనని చెప్పారు. వికలాంగులు అతి తక్కువ స్థాయి అంగవైకల్యము కలిగిన వారు మాత్రమే పరిశీలించబడుదురని అనగా తమ విధులు తాము నిర్వర్తించుకొనువారు అర్హులని తెలియజేశారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలి పోస్టు రిజర్వేషన్ వారీగా కుమారదేవం-1 (బిసి-ఏ), వేములూరు-3 (ఓపెన్ క్యాటగిరి), చాగల్లు-4 (బిసి-బి), మెహర్ బాబా గుడి 6 వ వార్డు (ఓపెన్ క్యాటగిరి), చిక్కాల-4 (ఎస్టి), నెలటూరు-1 (ఓపెన్ క్యాటగిరి), గౌరిపల్లి (బిసి-బి), రామ సొసైటీ 18 వ వార్డు (ఓపెన్ క్యాటగిరి), మలకపల్లి-3 (ఎస్.సి), పెనకనమెట్ట-3 (ఓపెన్ క్యాటగిరి), అరికిరేవుల-2 (బిసి-డి), చంద్రవరం-2 ( బిసి-ఇ) ఉన్నాయని పేర్కొన్నారు. ధరఖాస్తుతో పాటుగా తగు ధృవీకరణ పత్రములు జత చేసి దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. నివాసము, కులము, విద్యార్హతలు, 10 తరగతి మార్కులిస్ట్, పుట్టిన తేదీ, అంగవైకల్యం, భర్త మరణించినచో మరణ ధృవీకరణ పత్రము, మైనర్ పిల్లలు కలిగి ఉన్నచో దానికి సంబంధించిన ధృవీకరణ పత్రములు, ఫ్రీ స్కూలు ట్రైనింగ్ అయినచో సదరు ధృవీకరణ పత్రములు మొదలగు వాటిని గెజిటెడ్ అధికారితో అటస్టేషన్ చేయించుకుని ఈ నెల 11వ తేదీ నుండి 20వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు కార్యాలయములో అందచెయ్యవలెనని తెలియజేశారు.

పూర్తి చేసిన ధరఖాస్తును శిశు అభివృద్ధి పథక అధికారిణి, కొవ్వూరు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కార్యాలయము నందు నమోదు చేయించుకొనవలెనని, నిర్ణీత గడువు ముగిసిన పిదప అందిన దరఖాస్తులు పరిశీలించబడవని అన్నారు. ఈ ప్రకటన పూర్తిగా రద్దు పరచుటకు గాని లేదా మార్పులు చేయుటకు గాని కొవ్వూరు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయము వారికి అధికారములు కలవని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించగలరని సీడిపిఓ మమ్మీ తెలియజేశారు.

## లోటస్ హైస్కూల్ విద్యార్థుల దాతృత్వం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** స్థానిక పెదతాడేపల్లి లోటస్ హై స్కూల్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటారు. విజయవాడ వరద ముంపునకు గురైన బాధితులకు తమ వంతు సహాయాన్ని అందిస్తూ విరాళాలు సేకరించారు. గత రెండు రోజులుగా ప్రతి విద్యార్థి తమ బంధువులు స్నేహితులు పొరుగువారి నుండి విరాళాలు సేకరించారు. తద్వారా 5 లక్షల 60 వేల రూపాయలను చెక్ ను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు పార్టీ కార్యాలయంలో గురువారం అందజేశారు. కష్టంలో తోడుండాలనే మానవత్వ విలువలను పిల్లల్లో కలిగించాలని, అది పాఠశాల స్థాయి నుండే సాధ్యమని ప్రిన్సిపల్ దేవిప్రియ తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## అమలాపురం విజయదశమి ఉత్సవ కమిటీల సమావేశం



**అమలాపురం రూరల్, పెన్ పవర్,సెప్టెంబర్,12**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు విజయదశమి ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏడు వీధులు కొంకాపల్లి, మహిపాల వీధి, గండు వీధి, రవణం మల్లయ్య వీధి, రవణం వీధి, నల్లా వీధి, మరియు శ్రీరాంపురంలకు సంబంధించిన ఉత్సవ కమిటీ పెద్దలు పాల్గొని దసరా ఊరేగింపు అక్టోబర్ 12 శనివారం చేసుకొనుటకు కమిటీ సభ్యులు అందరూ నిర్ణయించుకున్నారు మరియు దసరా ఉత్సవాలకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమిష్టిగా ముందుకు తీసుకెళ్లే విధంగా అన్ని కమిటీల వారు సహకరించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## పన్ను బకాయిలు వసూలు

### చేయాలి:కమీషనర్ కె.రామచంద్రా రెడ్డి



**పెనుమంట్ర(భీమవరం ),పెన్ పవర్, సెప్టెంబర్ 12:**భీమవరం పట్టణంలో 24 వ వార్డు ను కమీషనర్ కె.రామచంద్రా రెడ్డి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వార్డ్ సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి త్వరితగతినే పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు గవర్నమెంట్ అందించే పథకాలను, సేవలను సకాలంలో ప్రజలకు అందచేయాలని అన్నారు. మరియు కుళాయి, ఆస్థి పన్నులు ఎవరైనా బకాయిలు ఉన్నచో వెంటనే నోటీస్ జారిచేసి బకాయి వసూలు చేసి మునిసిపల్ నిధులకు జమచేయాలని ఆయన సూచించారు. వార్డ్ పరిధిలో ఏ విధమైన చెత్త పారవేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన వార్డ్ సచివాలయ సిబ్బందికి సూచించారు.. మునిసిపల్ కమీషనర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వినాయక నిమజ్జనాలకు ఏర్పాట్లు



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** జగ్గంపేట గుర్రప్పాలెం వెళ్లే దారిలో ఉన్న పుష్కరకాలువ వద్ద వినాయక నిమజ్జనాల కోసం పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. కాలువ వద్ద తుప్పల తొలగించడం, లైట్లు, బారికేడ్లు ఏర్పాటును గురువారం జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి రాజన్ రాజు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ నిమజ్జనాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనాలకు వచ్చే భక్తులంతా కాలవలో దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలను నిమజ్జనాలకు తీసుకురావద్దని తెలిపారు. మద్యం సేవించి నిమజ్జనాల్లో పాల్గొనరాదని కార్యదర్శి రాజన్ రాజు పేర్కొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.5 లక్షలు విరాళం



**కాజులూరు, పెన్‌పవర్, సెప్టెంబర్ 12:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహానిధికి అందించిలంటూ డాక్టర్ కాదా వెంకటరమణ గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ కు రూ.5 లక్షల చెక్కు అందజేశారు.కార్యక్రమంలో మంత్రితో పాటు కూటమి నాయకులు మెట్ల రమణ బాబు,రిశ్వంత్ రాయ్,గంధం పల్లంరాజు,దంగేటి గౌరీ శంకర్, విత్తనాల వెంకటరమణ,కాకర్ల పూడి కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## 150 విద్యార్థినులకు కంటి పరీక్షలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ అగ్రవాల్ కంటి వైద్యశాల సిబ్బంది నేతృత్వంలో సుమారు 150 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. లాల్ బహదూర్ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాబోలు వెంకటేశ్వర్లు, బచ్చు విశ్వనాథం ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఆసుపత్రి సిబ్బంది పృద్విన్, దొరబాబు, కుసుమకుమారి నేతృత్వంలో ఈపరీక్షలు చేశారు. చిన్నపాటి దృష్టిలోపం ఉన్నవారికి సూచనలిచ్చారు మందులు ఉచితంగా అందించారు. కళ్ళ జోడు అవశ్యకత ఉన్నవారికి తగు సూచనలు ఆహారపు నియమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామకృష్ణ, సిబ్బంది, కమిటీ సభ్యులు అప్పారావు, జనార్ధన్, హనుమంతరావు పలువురు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబును జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కలిసారు. సామర్లకోటలో హెలిపాడ్ వద్ద సీఎం చంద్రబాబును కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కిర్లంపూడి మండలంలోని రాజుపాలెం గ్రామ పర్యటనలో ఆద్యాంతం తుమ్మలపల్లి రమేష్ ఆయన వెంట కొనసాగారు. వరద బాధితులకు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భోజనాలు వసతి ఏర్పాటు చేయడంపై సీఎం చంద్రబాబు తుమ్మలపల్లి రమేష్ ను అభినందించారు.

## మల్లేపల్లిలో గణపతిని దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం శ్రీ వరసిద్ధి వినాయకుడిని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపం దగ్గర జరిగిన అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పితాని వీరబాబు, ఉలిసి అయిరాజు, గణేష్, మొగిలి గంగాధర్, రామ్ రెడ్డి, రామకుర్తి బ్రహ్మాజీ, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, పాలెం బాబీ, కోలమూరి బుజ్జి, వీరబాబు పాల్గొన్నారు.

# దాతల సాయం అభినందనీయం: కలెక్టర్





**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** దాతల సాయం అభినందనీయమని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరు ఛాంబర్లో తాడేపల్లిగూడెం విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలసి రూ. 2,60,500, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ భీమవరం డివిజన్ తరపున రూ. 1,26,069 చెక్కులను విజయవాడ వరద బాధితుల సహాయార్థం కలెక్టరుకు జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, అప్సా అసోసియేషన్ సభ్యులు విడివిడిగా చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కష్టాలను అర్థం చేసుకుని ముందుకు వస్తున్న దాతలు సహాయం అభినందనీయమన్నారు. ఆపద సమయంలో ఆదుకున్నప్పుడే బాధితులకు మనోధైర్యం, ఊరట కలుగుతుందన్నా రు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను, సిబ్బందిని, అప్సా అసోసియేషన్ సభ్యులను కలెక్టరు నాగరాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి, తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారులు వి.హనుమ, పిఎంకె జ్యోతి, ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ, అప్సా అసోసియేషన్ సభ్యులు సుంకర మాణిక్యాలరావు, తిరుమల రవి, స్వర్ణలత, నందమూరి రాజేష్, సుభద్రాదేవి, హరి సింగ్, దితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అసోసియేషన్ సాయం రూ.7,54,030

**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** విజయవాడ వరద బాధితులకు అండగా పశ్చిమగోదావరి జిల్లా రెవెన్యూ అసోసియేషన్, ఉద్యోగులు నిలిచారు. తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రెవిన్యూ అసోసియేషన్, వీఆర్ఏ నుండి తహశీల్దార్ వరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి 7,54,030 రూపాయల చెక్కును గురువారం కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ నాగరాణి కి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ పశ్చిమగోదావరి జిల్లా రెవిన్యూ సిబ్బంది తరపున వరద బాధితులకు సహాయార్థం చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిం చటం అభినందనీయమ న్నారు. పశ్చిమగోదావరి జిల్లా రెవెన్యూ ఉద్యోలు ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ఉద్యోగ నిర్వహణలో ప్రజలకు అందించే సేవలతో పాటు ఆపద కాలంలో ఉన్న వారిని సహృదయంతో ఆదుకోవడం అభినం దనీయమని అన్నారు. డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు, తహశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఏలేరు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో ఏలేరు వరద బాధితులకు గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రాజుపాలెం గ్రామ సచివాలయం వద్ద గ్రామ టిడిపి నాయకులు గంధం ఈశ్వరరావు, గొడే దొరబాబు, పోకల దొరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొని వరద బాధితులకు 25కేజీల బియ్యం, కందిపప్పు పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, కేజీ పామాయిల్ తో కూడిన కిట్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు బుధవారం రాజుపాలెం లో పర్యటించిన సమయంలో వెంటనే వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. దీనిలో భాగంగానే గురువారం వరద బాధితులందరికీ ఇంటింటికి వెళ్లి మరి నిత్యావసర సరుకులు అందించడం జరిగిందన్నారు. అలాగే రాజుపాలెం, వీరవరం, భూపాలపట్నం గ్రామాల్లో పశువుల కోసం వంద టన్నుల దాణా కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వరద ముంపుకు గురైన ఇళ్లను జిల్లాలో ఉన్న ఫైర్ ఇంజన్లతో శుభ్రపరచాలని సీఎం చంద్రబాబు కలెక్టర్ కు ఆదేశించారని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. అనంతరం రాజుపాలెం, ముక్కోలు ప్రాంతాల్లో కాలువ గండికొట్టిన ప్రదేశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో సీతారామరావు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటిబాబు, అల్లు విజయ్ కుమార్, బస్వ వీరబాబు, తూము కుమార్, కుంచె తాతాజీ, కుర్ల చినబాబు, ముక్కులు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, గుడాల రాంబాబు, పాఠంశెట్టి మురళీకృష్ణ, కాకిలేటి రాయుడు, కాళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాయంలో చిన్నారుల సైతం ముందుకు రావడం అభినందనీయం: కలెక్టర్

## గ్రంధి షణ్ముఖ్ ను అభినందించిన కలెక్టర్ నాగరాణి


**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** విజయవాడ వరద బాధితులకు సాయం అందించడంలో చిన్నారుల సైతం ముందుకు రావడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

గురువారం కలెక్టర్ క్యాప్ కార్యాలయంలో ప్రభుత్వ మాజీ ఫ్ గ్రంధి శ్రీనివాస్ మనుమడు గ్రంధి షణ్ముఖ్ విజయవాడ ముంపు బాధిత ప్రజలను ఆదుకోవడానికి తనవంతుగా రూ.20,850 చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో విజయ వాడలో కొన్ని డివిజన్లు అతలాకుతలమై ఆ ప్రాంత ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, వారిని ఆదుకోవడానికి తాము సైతం అంటూ చిన్నారులు కూడా ముందుకు రావడం అందరికీ స్ఫూర్తిదాయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యా సంస్థలు ముందుకు వచ్చి దాతృత్వంతో విజయవాడ ముంపు బాధితులను ఆదుకుంటున్నారన్నారు. రెండవ తరగతి చదువుతున్న గ్రంధి షణ్ముఖ్ తన వంతు సాయంగా బంధువులు నుండి, తన పాకెట్ మని దాతృతంగా ఇవ్వడం సంతోషకరమని, ఈ సందర్భంగా చిన్నారి గ్రంధి షణ్ముఖ్‌ను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అభినందించి, ఆశీర్వదించారు.



## కాలువ పూడికతీత పనులు చేపట్టిన దేవీపట్నం ఎస్సై కె.వి.నాగార్జున...

**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్12:** మండలంలోని ఇందుకూరుపేట, రావిలంక గ్రామాల మధ్య ఉన్న ఇనుకొండ వాగు కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇసుకతో పూడుకుపోవడంతో, వర్షాలకు కాలవ కలవర్టుపై నుండి వెళ్లడంతో ప్రజలు,ప్రయాణికులు,విద్యార్థులు,తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు.దీనిని గమనించిన దేవీపట్నం ఎస్సై కె.వి నాగార్జున స్పందించి జెసిబి సహాయంతో కాలవ పూడుకుతీత పనులు చేపట్టారు.ఎస్సై నాగార్జున మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండలంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా పలు కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో ఇనుకొండ వాగు పూడుకుతీత పనులు తమ సిబ్బందితో కలిసి చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమం చేపట్టిన ఎస్సై కు వాహనదారులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కోతకు గురైన ఇర్రిపాక ఏటి గట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఏలేరు వరద ఉధృతితో గండ్లు పడిన ప్రాంతాన్ని గురువారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఆర్టీవో సీతారామారావు ఇరిగేషన్ ఏఈ శేషగిరిరావు, ఇరిగేషన్ డి ఈ శ్రీను లతో కలిసి పరిశీలించారు. అనంతరం తిరుమాలి రెగ్యులేటర్ పరిస్థితిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ అధికారులతో మాట్లాడుతూ జగ్గంపేట మండలం ఇర్రిపాక నుండి కిర్లంపూడి మండలం ముక్కొల్లు వరకు ముంపు ప్రాంత గ్రామాలలో ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాలన్నారు. పటిష్టమైన చర్యలు చేపట్టి రాబోయే రోజుల్లో ఏలేరు వరదను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కుంచే తాతాజీ, బదిరెడ్డి అచ్చన్న దొర, మల్లిరెడ్డి సిరి, మండపాక అప్పన్నదొర, పాఠంశెట్టి బాబ్జి, జ్యోతుల వీరభద్రరావు, మంచం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఫణీంద్ర కుమార్ నాయకత్వంలో జరుగు రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరుకావాలని జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చేబ్రోలు వెంకటాచలం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీలు రెండో శనివారం , ఆదివారం విశాఖపట్నం నోవాటల్ ఎదురుగా ఉన్న బ్లాక్ అండ్ వైట్ హోటల్ లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాపు మంత్రులు, కాపు ప్రజాప్రతినిధుల సమక్షంలో నూతన రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు అవుతుందన్నారు. అగ్ర కులంలో పుట్టి పదో తరగతి వరకు గవర్నమెంట్ స్కూల్లో చదివి 500 మార్కులతో పాసైన ప్రతి విద్యార్థి కి ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కాలేజీల్లో చదువుచున్న వారికి రూ.5వేలు స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరర్ మాధవ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోలేటి సూర్యనారాయణ, సభ్యులు యర్ర ఆగ్నేశ్వర రావు, నంగినేడి వెంకట ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణకు అధికారులు రైతులకు సూచన





**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 12** మండలంలో ఉన్న 18 గ్రామాల రైతు సేవ కేంద్రాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఆదేశాలతో వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ సిబ్బంది,కలిసి ఎలుకుల నివారణకు రైతులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మందు తయారు చేసుకునే విధానం గురించి ఎలుకలు పంటకు ఏ విధంగా నష్టం చేస్తాయి అనే విధానం పై సామూహికంగా అందరూ ఒకేసారి ఈ మందును పెట్టుకున్నట్లయితే ఎలుకలను నివారించవచ్చని రైతులందరికీ తెలియజేశారు.ఎలుకల మందు కలిపిన ఎరను అందరికీ పంపిణీ చేయడం జరిగింది.

### ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ.42వేలు స్వాధీనం

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** జగ్గంపేట మండలం కాటావులపల్లి గ్రామంలో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సీఐ ఎస్.లక్ష్మణరావు మరియు జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు గురువారం సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై వివరించారు.

# వరదబాధితులకు బియ్యం కందిపప్పు పంపిణీ





**- చింతూరు ఐ.టి.డి.ఎ.పి.ఒ అపూర్వ భరత్**

**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.12** మండలంలోని రేఖపల్లి ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ ఆధ్వర్యంలో వడ్డిగూడెం కాలనీ,ధర్మతాళ్ల గూడెం గ్రామాల ప్రజలు రేఖపల్లి ఎం.డి.ఒ. కార్యాలయం గ్రామ సచివాలయం,మినీ గురుకులం,అటవీశాఖ కార్యాలయం పునరావాస కేంద్రంలో చుట్టుప్రక్కల పాకలు వేసుకున్న వరద భాదిత 125 మంది కుటుంబాలకు చింతూరు ఐ.టి.డి.ఎ.పి.ఓ అపూర్వ భరత్ సబ్ కలెక్టర్ శ్రీ కల్ప శ్రీ ద్వారా పది కేజీల బియ్యం,మూడు కేజీల కందిపప్పు, బెడ్ షీట్స్,టవల్స్,దుప్పట్లు,దిండ్లు,రెండు సంచులు,ఉన్న కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,పూనెం సరోజినీ,జెడ్.పి.టి.సి వాళ్ల రంగారెడ్డి, ఎం.ఆర్.ఒ.ఎస్.సుబ్బారావు ఎ.ఎస్.డి. ఎస్ డైరెక్టర్,గాంధీ బాబు,ఎటపాక సి.ఐ.కన్నప రాజు,మండల ప్రజాప్రతి నిధులు ఎ.ఎస్.డి.ఎస్.సిబ్బంది.వివిధ పార్టీల నాయకులు,తదితరలు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్

**అమలాపురం టౌన్ పెన్ పవర్ సెప్టెంబర్ 12** ఇటీవలే విజయవాడ లో వరదలు వల్ల అనేక మంది ఇంటిలోనుండి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వరద బాధితులకు అండగా నివలనే సంకల్పంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎర్ర వంతెన,అమలాపురం చెందిన ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు ఆరు వందల మందికి బిస్కెట్లు,బ్యాన్స్, ఫ్రూట్స్,వాటర్ బాటిల్స్,యూనియన్ గౌరవ అధ్యక్షులు బొంతు బాలరాజు చేతులు మీదగా బాధితులకు అందజేయడం జరిగింది. ఆటో కార్మికులుగా ప్రజలు పడే కష్టం తెలిసిన వాళ్ళుగా యూనియన్ సభ్యులు తమ తమ విరాళంతో వరద బాధితులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ విజయవాడ వరద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమకు తోచిన సాయన్ని అందజేయాలని కోరారు. వరద బాధిత కుటుంబాలకు అండగా నిలిసిన ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సభుల్ని పలువురు అభినందించారు.



## నియోజకవర్గ ప్రజానీకానికి రుణపడి ఉంటా-మద్దిపాటి

**నియోజకవర్గ ప్రజానీకానికి రుణపడి ఉంటా-మద్దిపాటి**

**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 12** వరద బాధితులకు తక్షణ సహాయం అందించిన గోపాలపురం నియోజకవర్గ ప్రజానీకానికి శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కృతజ్ఞతలు తెలిపారు.గురువారం నల్లజర్లలోని పార్టీ కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం నాయకులు కార్యకర్తలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరిన తక్షణమే నియోజకవర్గ ములోని గోపాలపురం, దేవరపల్లి,నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాల నుండి 58 లక్షల 58 వేల999 రూపాయలు సేకరించారన్నారు.అంత తక్కువ సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి వరద బాధితులకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన స్ఫూర్తి రాష్ట్రానికి, దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం



మండలము చెందిన కొవ్వూరుపాడు గ్రామ మాజీ సర్పంచ్ పి.రంగరాజు,ఉండవల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమాధులపై పోలవరం ప్రాజెక్ట్ కడతర



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 12.**పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ దీనికి తోడు భారీ వర్షాలు కురుస్తుండడంతో జూలై,ఆగస్టు,సెప్టెంబర్ మూడు నెలలు వరదలు చుట్టూ మూటడంతో మండల కేంద్రంలోని ప్రజల బాధలు వర్ణాతీతమని మండల కేంద్రంలోని యువత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు.ఈ సమావవేశంలో సర్పంచ్ హేమంత్ గాంధీ మాట్లాడుతూ శబరి,గోదావరి మధ్యలో ఉన్న కూనవరం పంచాయితీ వరదలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని,పోలవరం ప్రాజెక్టు మొదలైనప్పటి నుండి పరిహారం ఇస్తాము,మిమ్మల్ని పంపిస్తాము అంటూ ప్రతీ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చి మా ఓట్లతో గెలిచి మమ్మల్ని వరదల్లో ముంచేస్తున్నారని,మా సమాధులపై పోలవరం ప్రాజెక్టు కడుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ శుభిక్షంగా ఉండటం కోసం ప్రాజెక్టు కట్టడం మంచిదే కానీ,ప్రతీ ఏటా వరద నీట మునిగే మాపరిస్థితి ఏంటని అన్నారు.ప్రభుత్వాలు మా త్యాగని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలపై శాంతియుతంగానే సమస్యను ముందుకు తీసుకు వెళ్ళే విధంగా కూనవరం పంచాయతీ యువత ముందుకు అడుగు వేసి కార్యాచరణ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి మా సమస్యను వివరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూనవరం, టేకులబోరు యువత పాల్గొన్నారు.

## అంగన్వాడి పోస్టులకు ఆహ్వానం-నాగలక్ష్మి

**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 12**గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ నాగలక్ష్మి ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు.గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల మండలంలోని ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన వివాహిత మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.నల్లజర్ల మండలం చాదరాశి కుంట గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉందన్నారు.ఓపెన్ క్యాటగిరిలో ఉన్న ఈ పోస్టుకు అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే నల్లజర్ల మండలంలోని చాదరాశి కుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాలు పోస్టు కు బీసీ బి, నభి పేట జనరల్, నల్లజర్ల 2 జనరల్ కేటగిరి మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే దేవరపల్లి మండలంలోని యర్నగూడెం,గౌరీపట్నం గ్రామాల్లో ఉన్న ఓపెన్ క్యాటగిరి పోస్టులకు, గోపాలపురం మండలంలోని గంగోలు పంచాయతీలోని హుకుంపేట ఉన్న పోస్టుకు జనరల్ కేటగిరి,వేలచింతలగూడెం 2 పోస్టుకు బీసీఏ కు చెందినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసేవారు స్థానికులై 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయసులై ఉండాలన్నారు.అర్హులైన వారు ఈనెల



20వ తేదీ లోపు గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందాలని సిడిపిఓ నాగలక్ష్మి కోరారు.

## ఏలేరు వరద పరిస్థితిని షర్మిలకు వివరించిన జగ్గంపేట కాంగ్రెస్ ఇంచార్జ్ శివ గణేష్




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** ఏలేరు వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం పెద్దాపురం మండలానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డిని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ కలిశారు. ఏలేరు వరద వల్ల కిర్లంపూడి మండలంలో జరిగిన నష్టాన్ని శివ గణేష్ షర్మిల దృష్టికి తీసుకువెళ్లారు. షర్మిల రెడ్డి మాట్లాడుతూ ఏలేరు వరద బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. తక్షణమే నీట మునిగిన పంట భూములన్నింటికీ ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా భూపాలపట్నం గ్రామంలో గల్లంతైన వ్యక్తి కుటుంబాన్ని రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి సంబంధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే 1000 కోట్ల రూపాయలతో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, జగ్గంపేట బ్లాక్ అద్యక్షులు చంద్రమౌళి చిన్నారి పాల్గొన్నారు.

## గూటాల సీతమ్మ అనారోగ్యంతో మృతి

**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.12** మండలంలోని చింతరేవుపల్లి గ్రామానికి చెందిన గూటాల సీతమ్మ,అనే వృద్ధురాలు గోదావరి వరదల సమయంలో అనారోగ్యానికి గురి అయ్యింది.గోదావరి వరదలు ఉదృతంగా రావడంతో బయటకు వెళ్లే మార్గం లేక గృహములోనే మృతి చెందినది.సీతమ్మ అంత్యక్రియలు స్థలం కూడా వరదలు కారణంగా మునిగిపోవడం జరిగింది.చింతరేగుపల్లి గ్రామం ఊరి చివరన ఉన్న చిన్నగుట్ట పై అంత్య క్రియలు బంధవులు పూర్తిచేశారు.సీతమ్మ గత నాలుగు సంవత్సరాల పాటు పెన్షన్ కోసం ప్రభుత్వ%శీ% చుట్టూ తిరిగిన కూడా ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి పెన్షన్ అందకుండానే తుది శ్వాస విడిచింది.చింతరేగుపల్లి గ్రామంలో విచాద శాయలు అలుముకున్నాయి.



## గణపతి ఉత్సవాల్లో అలరించిన కోలాటం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 12 :** గండేపల్లి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో కొత్తూరు సెంటర్ కింది వీధిలో బాల వినాయకుడు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఉత్సవాల్లో భాగంగా కోలాటం ఏర్పాటు చేశారు. బాల గణేష్ కమిటీ సభ్యులు వినయ్ అండ్ టీం ఏర్పాటుచేసిన



కోలాటం భక్తులను ఎంతగానో అలరించింది ఆకట్టుకుంది. భారీగా భక్తులు హాజరై కోలాటాన్ని తిలకించారు.

## పౌష్టికాహారంతోనే మేలు




**పెనుమంట్ర,పెన్ పవర్,సెప్టెంబర్-12:**గర్భిణీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ కొడమంచిలి సెక్టార్ సూపర్వైజర్ సూర్య కుమారి అన్నారు. పౌష్టికాహారం మాసోత్సవాల్లో భాగంగా గురువారం కొడమంచిలి సెక్టార్ పరిధిలో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలను అందించే వంటకాలను తయారు చేయాలన్నారు. పోషక విలువలు నష్టపోకుండా ఎలా వండుకోవాలో దానిపైవివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ కృష్ణవేణి, అంగన్వాడి కార్యకర్తలు మైలే విజయలక్ష్మి, నాగలక్ష్మి,సత్యవతి, ఆర్ ఏ పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం 10 వేలు కాదు రూ. 25 వేలు ఇవ్వాలి





## ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 12** : రైతులను ఏలేరు నిండా ముంచిందని, వేల ఎకరాల పంటలు నీట మునిగాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పెద్దాపురం నుంచి కాండ్రకోట వెళ్లే రహదారిలో ఏలేరు వరద ఉధృతికి గురైన పంట పొలాలను గురువారం ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక విలేఖరులతో షర్మిలారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏలేరు కాలువ మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో వరద తాకిడికి పంటలు మునిగి రైతులు దారుణంగా నష్టపోయారన్నారు. ఒక్కో రైతు ఇప్పటివరకు సుమారు రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టారని, పెట్టుబడి మొత్తం వరద పాలయిందని, ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుమారు రూ. 135 కోట్లతో ఏలేరు ఆధునీకరణ పనులు ప్రారంభించారని, ఆయన తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఆ పనులపై దృష్టి సారించలేదన్నారు. గత 10 ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణ పనులను టీడీపీ, వైయస్ఆర్సీపీ ప్రభుత్వాలు గాలికొదిలేసాయని ఆమె దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తుమ్మల దొరబాబు, అధిక సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పురంధేశ్వరి పై ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధం.. యాళ్ళ దొరబాబు.



**అమలాపురం టౌన్ పెన్ పవర్ సెప్టెంబర్ 12:**రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి రాజమండ్రిని పట్టించుకోవడం లేదంటూ ఓ మీడియాలో వచ్చిన వార్త పూర్తిగా వాస్తవానికి విరుద్ధంగా ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు, జిల్లా ఆల్డా ఛైర్మన్ యాళ్ల దొరబాబు ఖండించారు. రాజమండ్రి ఎంపీగా పోటీచేసి ప్రజాభిమానంతో భారీ మెజార్టీతో గెలిచిన పురంధేశ్వరి రాజమండ్రిలో ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలులో నిమగ్నమవుతోన్న సమయాల్లో తప్ప మిగిలిన అన్ని సమయాల్లోనూ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో చేపడుతోన్న అన్ని కార్యక్రమాల్లోనూ ఎంపీ పురంధేశ్వరి పాల్గొంటున్నారని, కానీ రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గంలో కనిపించడం లేదని చెప్పడం కేవలం విడ్డూరంగా ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ అగ్రస్థానంలోఉందని, కేవలం రాజమండ్రి, అనపర్తి నియోజకవర్గాల్లోనే తప్ప మిగిలిన ప్రాంతాల్లో మందకొడిగా సభ్యత్వ నమోదు అవుతోందని చెప్పుకు రావడం హాస్యాస్పదమని దొరబాబు అన్నారు. పురంధేశ్వరి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గంతోపాటు అమలాపురం, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు శరవేగంగా జరుగుతోందని, అదేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాకుండా వేరే పార్టీల నాయకులకు అందుబాటులో ఉంటున్నారని, దీని వల్ల బీజేపీలో చేరాలనుకున్నవాళ్లు మరో పార్టీలవైపు చూస్తున్నారని వ్యాఖ్యానించడం కూడా వాస్తవం కాదన్నారు. బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసిన ఘనత పురంధేశ్వరి కి దక్కుతుందని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అలుపెరగని కృషిచేస్తున్నారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటున్న ఎంపీ పురంధేశ్వరి పై బురదచల్లాలనుకోవడం తగదన్నారు.

## కాండ్రకోట సాయి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తండ్రి



**కాజులూరు, పెన్‌పవర్, సెప్టెంబర్ 12:** మండల పరిధిలోని శీల గ్రామంలో ఇటీవల కాండ్రకోట సాయి తల్లి మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఆ కుటుంబాన్ని పరామర్శించి,సాయికి మనోధైర్యం కల్పించారు.సత్యంతోపాట శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ, కూటమి నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలి-యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ



**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 12:**డిసెంబర్ నెలలో నాలుగు రోజుల పాటు జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యుటిఎఫ్ అల్లూరి జిల్లా కోశాధికారికె.కృష్ణ కోరారు.స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో యుటిఎఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు కె.రఘుబాబు అధ్యక్షతన ఉపాధ్యాయ సమావేశం గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొందిన సిహెచ్ రామకృష్ణను యుటిఎఫ్ మండల శాఖ తరపున ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల మహిళా అధ్యక్షురాలు రుక్మిణి దేవి మండల శాఖ నాయకులు సత్య కిరణ్ ఎంపీపీ పాఠశాల హెచ్ఎం చిన్నారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సభ్యత్వాలకు మంచి ఆదరణ ఉంది.

### సభ్యత్వాల ఇన్చార్జి సురేందర్ రెడ్డి..



**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 12**భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం అనపర్తి నియోజకవర్గం లోని రంగంపేట మండలంలో ప్రతి గ్రామంలోనూ మంచి ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ మండల ఇంచార్జ్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సురేందర్ రెడ్డి నేతృత్వంలో నమోదు కార్యక్రమాలు నిర్వహించారు.బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు లో భాగంగా గురువారం ఆయన మాట్లాడుతూ రంగంపేట మండలం కే కోటపాడు, పి కోటపాడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయడం జరిగిందన్నారు. గత మూడు రోజుల్లో రంగంపేట మండలంలో 878 బిజెపి సభ్యత్వాలు నమోదు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం బిజెపి అధ్యక్షులు మైలవరపు సాయిరాం కొండేపూడి శ్రీనివాస్, సింగన సాయి కృష్ణ, పి సత్యవేణి రామచంద్రరావు,తోట సూర్య భాస్కర్ రావు ,కడియాల సాయిరాం, సింగన వీర వెంకట సత్యనారాయణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో ప్రారంభమైన పవిత్రోత్సవాలు.





**అంతర్వేది/అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12:** నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన అంతర్వేది లక్ష్మీనరసింహుని ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ సంవత్సరం భాద్రపద మాసంలోని నవమి నాటి రాత్రి నుంచి దశమి, ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో నిర్వహిస్తుంటారు. తొలి రోజు ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రీయంగా కార్యక్రమాన్ని మంగళ వాయిద్యాలు నడుమ వైభవంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా మొదటి రోజు అర్చకులు దీక్షాధారణ చేసి మూలమూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా విష్వక్సేన పూజ, పుణ్యహవచనం చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం నవకలశా రాధన, సప్తకలశారాధన, పవిత్రాలకు అర్చనలు, నిర్వహించి స్వామి వారికి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమములో చైర్మన్ మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహదూర్ వారు, ఆలయ సహాయ కమీషనర్ వి. సత్యనారాయణ వారు, ఆలయ పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొనియున్నారు.

## రైతులు మేలైన వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి-మాధవ్



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 12** వరి సాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మాధవ్ అన్నారు.మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు పొందేలా రైతులకు వ్యవసాయంలో తర్ఫీదు ఇవ్వడమే పొలంబడి ప్రధాన ఉద్దేశం అన్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమానికి హాజరైన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు మానుకొండ శ్రీనివాస్,నరసింహ రావు లు మాట్లాడుతూ ప్రస్తుతంలో వర్షాలు పడటం వల్ల ఆకు ముడత,కాండం పులుసు పురుగుల ఉధృతి తగ్గిందన్నారు.రైతులు అనవసరంగా మందులు పంటకు పిచికారి చేయవద్దని హితవు పలికారు.పంటకు ఎరువులు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు మందు ప్యాకెట్ పై ఉన్న నిబంధనలను చదివి అవి మీ పంటకు సరిపోతాయా లేదో చూసుకుని అవగాహనతో మాత్రమే పంటకు వినియోగించాలన్నారు.అధిక గాఢతఉన్న పురుగుమందులను వాడడం వల్ల మిత్ర పురుగులు నశిస్తాయన్నారు.అటువంటి సమయంలో శత్రు పురుగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు.సమగ్ర సస్యరక్షణ,సమగ్ర పోషక యాజమాన్యం పాటించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు.అనంతరం మండలంలోని వెంకటాయపాలెం గ్రామ శివారులో ఇటీవల కురిసినభారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట పొలాలను అధికారుల బృందం పర్యటించారు.అలాగే కొవ్వాడ కాలువ వల్ల ముంపుకు గురైన వరి పొలాల్లో పంట పొలాల్లో వర్షం నీరు తగ్గిన తర్వాత ఎకరాకు 20 కేజీల యూరియా,15 కేజీల పొటాష్ చల్లాలని శాస్త్రవేత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ ఎస్ జయ రామలక్ష్మి,కొవ్వూరు ఏడిఏ పి.చంద్రశేఖర్,మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు,సిబ్బంది వీరలక్ష్మి,మణికంత,దివ్య ,రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్ మన్ సర్వే పివిటీజీల సమక్షంలో చేయించాలి



**వై రామవరం పెన్ పవర్ సెప్టెంబర్ 12 :** ప్రధానమంత్రి జన్ మన్ సర్వే పివిటిజి ల సమక్షంలో జరిపించాలని ఆదివాసిల చైతన్య వేదిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. వై రామవరం మండల పరిషత్ ఆఫీసులో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీడీవో ల సమక్షంలో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని లచ్చిరెడ్డి తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ ఏజెన్సీ పరిధిలో నివసిస్తున్న కొండ రెడ్డి కులాల ( పీవీటి జి)కు తెలియకుండా దొంగ దారిన పీఎం జన్ మన్ సర్వే కార్యక్రమం మైదాన ప్రాంతం రావులపాలెం గ్రామస్తుడైన రామ్ గోపాల్ అనే గిరిజనేతరుడు కాంట్రాక్ట్ తీసుకుని,మా ప్రాంతంలో ఉన్న నాన్ పివిటిజి లతో అసలైన పివిటిజి ల ప్రమేయం లేకుండా సర్వే చేయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కొండ రెడ్డి అనబడే పీవీటి జిల కులంలోకి దొంగ కుల ధ్రువ పత్రాలు రెవెన్యూ కార్యాలయంలో అడ్డదారిలో సంపాదించిన వారు ఈ సర్వేలో ప్రవేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన పీవీటీజీ లకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఐటిడిఏ పిఓ ఆధ్వర్యంలో పివిటిజి లతో కమిటీ ఏర్పాటు చేయించి, న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి పివిటిజీ లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి చైతన్య వేదిక సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు అని తెలిపారు.

## ఆంధ్రా షుగర్స్ 2 కోట్ల విరాళం



**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** విజయవాడ వరద బాధితుల ఆంధ్రా షుగర్స్ యాజమాన్యం 2 కోట్ల రూపాయలు విరాళం సీఎం సహాయ నిధికి ప్రకటించింది. ఆంధ్రా షుగర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుత రామయ్య(అచ్చిబాబు) సీఎం నారా చంద్రబాబు నాయుడుకి 2 కోట్ల రూపాయిలు చెక్కును గురువారం అమరావతిలో అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆంధ్ర షుగర్స్ యాజమాన్యాన్ని అభినందించారు.మసీలో ఆదర్శ కాకినాడ డైమండ్స్ జెసిఐ వార్షికోత్సవ కార్యక్రమాలు గురువారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో గల వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అలాగే కళాశాలలో వాయిస్ ఆఫ్ యూత్ కార్యక్రమాలు నిర్వహించి భారత దేశ అభివృద్ధికి యువత యొక్క ప్రాధాన్యతలను ఆదర్శ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు ఫార్మసీరంగంలో కెరియర్ గైడెన్స్ కు ఉన్న అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సృజని, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం సంకీర్తన, భార్గవి, దీప్తి ,వలస రెడ్డి, స్వర్ణ ,విజయ్ కుమార్, డాక్టర్ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో నారాయణరెడ్డి సేవలు అభినందనీయం..




### -ఎమ్మెల్యే నల్లమిల్లి...




**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 12** తాను జన్మించిన గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వామి గా ఉంటూ గ్రామాభివృద్ధిలో నారాయణరెడ్డి అందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశంసించారు. పొలమూరు తూర్పుపేట లో వెంచేసియున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసారు. శిధిలవస్థకు చేరుకున్న ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి హయాంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయగా, ప్రస్తుతం ప్రముఖ వ్యాపారవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి తన స్వంత ఖర్చు రూ. 50 లక్షలు వెచ్చించి ఆలయాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ద్వారంపూడి నారాయణరెడ్డి కీ దుస్సాలువా, పూలమాలలు తో సత్కరించారు. నారాయణరెడ్డి సేవలు, దాతృత్వం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. అనంతరం నారాయణరెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే కీ జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ద్వారంపూడి ఈశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్తి దేవానంద రెడ్డి బాబా, కొవ్వూరు వెంకటరెడ్డి జి ఎన్ రెడ్డి ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం జన్ మన్ సర్వే విజయవంతం చేయాలి




**వై రామవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 12 :** పిఎం జన్ మన్ సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదివాసీల చైతన్య వేదిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం పి వి టి జిల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసే సిసి రోడ్లు డ్రైనేజీలు పంట బోర్లు, వ్యవసాయానికి ట్రాక్టర్లు త్రాగునీరు మొదలగు మౌలిక సదుపాయాలు అన్ని కులాల వారికి ఉపయోగపడతాయని అన్నారు. ఎస్టి కులంలో ఉన్న అందరూ ఆలోచన చేసి పిఎం జన్ మన్ సర్వేను విజయవంతం చేయాలని లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రతిభ కనబరచాలి

### ఆదర్శ లో జెసిఐ వార్షికోత్సవం నాలుగో రోజు




**గంగవరం/ గోకవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 12:**విద్యార్థులు విద్యార్థి స్థాయి నుండి ప్రతిభ కనబరచాలని ఆదర్శ కాకినాడ డైమండ్స్ జె సి ఐ జె ఎఫ్ డి ప్రవల్లిక జె ఎఫ్ పి సంతోష్ శివకుమార్ పిలుపునిచ్చారు. గోకవరం మండలం కొత్తపల్లి లోగల ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఆదర్శ కాకినాడ డైమండ్స్ జెసిఐ వార్షికోత్సవ కార్యక్రమాలు గురువారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో గల వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అలాగే కళాశాలలో వాయిస్ ఆఫ్ యూత్ కార్యక్రమాలు నిర్వహించి భారత దేశ అభివృద్ధికి యువత యొక్క ప్రాధాన్యతలను ఆదర్శ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు ఫార్మసీరంగంలో కెరియర్ గైడెన్స్ కు ఉన్న అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సృజని, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం సంకీర్తన, భార్గవి, దీప్తి ,వలస రెడ్డి, స్వర్ణ ,విజయ్ కుమార్, డాక్టర్ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపాలని రాస్తారోకో

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,సెప్టెంబర్ 12 :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీన ప్రైవేటీకరణ ను ఆపాలని, ఆ పరిశ్రమకు గనులు కేటాయించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మకం ఆపాలని కోరుతూ తాడేపల్లిగూడెం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ ఐల్యాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టి మోడీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని చెప్పారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అని, విశాఖ ఉక్కు పరిరక్షణకై నిరంతర పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమం 1300 రోజులుగా జయప్రదంగా సాగుతుందని వారు అన్నారు. 2024 ఎన్నికల ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను ఆపుతామని ప్రగల్భాలు పలికిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాపకింద నీరులా బిజెపి ప్రభుత్వానికి అండదండలు అందిం చడం సిగ్గుచేటన్నారు. వందశాతం పెట్టుబడులు ఉపసంహరణ చేయాలనే బిజెపి, టిడిపి కూటమి ప్రభుత్వ విధానం ఓడిపోవడం ఖాయమని వారు అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను కేంద్రం, టిడిపి కూటమి ఉపసంహరించుకునే వరకూ పోరాటాలు ఆగవని తేల్చి చెప్పారు. సొంతగనులు లేకపోయి నా కోట్ల నికరలాభాలను ఆర్జించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల కన్వీనర్ చిర్ల పుల్లారెడ్డి,సత్తి కోదండ రామిరెడ్డి, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, జవ్వాది శ్రీను, చిటికిన రాము,పోతు శ్రీను,నరమాల కృష్ణ,తేతలి నాగిరెడ్డి, మేత్రేటి రమణ, పులిమంతుల రమణ, కుంచంగి నానాజీ, గొర్రెల సతీష్ కుమార్, యడవల్లి వెంకట దుర్గారావు, పతివాడ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆచంట ఎమ్మెల్యే పితానికి ఘన స్వాగతం

**రాజమహేంద్రవరంలో ఘనంగా స్వాగతం పలికిన పోడూరు మండల నాయకులు**

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -12:**ఆచంట ఎమ్మెల్యే, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణను పోడూరు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఆయన సతీమణి అనంతలక్ష్మి 15 రోజులపాటు లండన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి క్రమంలో గురువారం రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఆ దంపతులిద్దరికీ ఘన స్వాగతం లభించింది. పర్యటన ముగించుకుని ఆయన స్వగ్రామైన పోడూరు మండలం కొమ్ముచిక్కాల విచ్చేస్తున్నారన్న సమాచారంతో ఆ పార్టీ మండల నాయకులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి తరలి వెళ్లారు.



పూలమాలలు, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కలిసిన వారిలో గుబ్బల అప్పన్నస్వామి, శీలబోయిన జయరామకృష్ణ, బొక్క సూర్యనారాయణ, బొంతు కాశీ విశ్వనాథ్, కేత నాగరాజు, గోపాలకృష్ణ (జీకే), తదితరులు ఉన్నారు.

# వరద ముంపు ప్రాంతాలు పరిశీలించిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల.





**ముమ్మిడివరం పెన్ పవర్ సెప్టెంబర్ 12:**స్థానిక మండలం లంక ఆఫ్ ఠానేలంక పంచాయతీ కునాలంక గ్రామంలో వరద పరిస్థితిని సమీక్షించి సహాయక చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ లంక గ్రామాలకు రీవిట్మెంట్ శాంక్షన్ తీసుకువచ్చి రక్షణ చర్యలు చేపడతామని అన్నారు.
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో లంక గ్రామాల్లో పర్యటించినప్పుడు పది రోజుల్లో రీవిట్ మెంట్ పనులు చేపడతామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. రెవెన్యూ, హెల్త్ ,ఎన్ డి ఆర్ ఎఫ్, బృందాలు వరద సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి విపత్తుల నిధుల నుండి లంక గ్రామాలు ముంపుని కాపాడుతామని అన్నారు. ఆయన వెంట గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, అర్థాని శ్రీనివాసరావు, గుద్దటి జమ్మి, చిక్కాల అంజిబాబు తాడి జానకిరామ్ యళ్ల ఉదయ్, రాంకిరెడ్డి రాంబాబు, మెర్ల ప్రసాద్, నడుంపల్లి శ్రీను దంగేటి శ్రీనివాస్ రాజు ,రమేష్ ,గోదసి పండరీష్ ,దూడల స్వామి నాయుడు, గోదసి గణేష్, తోత్తరమూడి జ్యోతి బాబు నేలపాటి వంశీ లతో పాటు పలువురు ఉన్నారు

# ఆటల పోటీలను ప్రారంభించిన హరీష్ మాధుర్, బుచ్చిబాబు.






**ఐ పోలవరం/ముమ్మిడివరం పెన్ పవర్ సెప్టెంబర్ 12:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ%శీ% -పాఠశాల విద్య శాఖ ఆద్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సౌజన్యం తో మండల స్థాయి ఆటల పోటీలు 12.9.2024 తేదీన గురువారం ఉదయం ఐ పోలవరం మండలం జి వేమవరం గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలకు ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) మరియు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి విచ్చేసినారు.వీరు ఇద్దరికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు వీరు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ,మథర్ తెరిసా , సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేశారు.అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సలాది వెంకట్ నారాయణ అధ్యక్షత బహిరంగ సభ ఏర్పాటు చేసారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఓఎన్జిసి బిల్డింగ్ పాడైందని ,గ్రౌండ్ మెరక చేయాలని ,గేట్ ఏర్పాటు చేసి మా పాఠశాలకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సెంటర్ ఏర్పాటు చేయుటకు కృషి జరపాలని ,కంప్లీట్ కానీ అదనపు తరగతి భవనాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు దీనికి స్థానిక శాసనసభ్యులు బుచ్చిబాబు మాట్లాడుతూ మీరు అడిగిన అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతులను ,ఓఎన్జిసి బిల్డింగు నిర్మాణానికి ,గ్రౌండ్ మెరక చేయడానికి గేట్ ఏర్పాటు చేయడానికి నా వంతు నేను కృషి చేస్తానని తెలియజేశారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ నాన్నగారు చదువుకొన్న స్కూల్ అని వీటి అవసరాలను తీర్చడం నా బాధ్యతని తెలియజేశారు. కంప్లీట్ కానీ అదనపు తరగతి గదులను పూర్తి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు.ఈ స్కూల్ బాగోగులు చూచుట నా బాధ్యతని ఈ మండలంలో నాన్నగారు తిరిగిన నేలని దీనిని కచ్చితంగా అభివృద్ధి పథంలో నడిపించుటలో నా పాత్ర కీలకంగా ఉంటుందని తెలియజేసి జిఎంసి బాలయోగి చిత్రపటాన్ని పాఠశాలకు బహుకరించారు.తరువాత కోకో వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ కోర్టులను బుచ్చిబాబు హరీష్ మాధుర్ ప్రారంభించారు. షటిల్ బ్యాడ్మింటన్ వాలీబాల్ ఆడి పిల్లలను ఉత్సాహపరిచారు .చిన్ననాటి ఆటలను గుర్తుకు తెచ్చుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, స్థానిక సర్పంచ్ నల్ల సుదర్శన్ రావు,గుత్తిన దీవి సర్పంచ్ లంకలపల్లి బుల్లియ్య, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, దాట్ల పృధ్వి రాజు , దాసరి జగదీశ్వరి, సాకా సీతా దేవి, పెంట రవి, ఎంపీటీసీ సభ్యులు లంకలపల్లి దుర్గారాణి జమ్మి, చోడిశెట్టి జ్యోతి నాయుడు, హై స్కూల్ చైర్మన్ బసవ అప్పారావు, ఎంఈఓ తిరుమల రావు, చోడిశెట్టి బ్రహ్మానందం, కొండమూరు విజయబాబు, మద్దిమ్సెట్టి శెట్టి పురుషోత్తం, ఎలిపే నాగజ్యోతి ,కర్నీడి భైరవ స్వామి, గాలి అనంతలక్ష్మి, 11 హైస్కూల్ నుండి పీడీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా సెక్రెటరీ అడబాల విజయ శ్రీనివాసరావు,కొండేపూడి ఈశ్వర్ రావు, జి వేమవరం పి ఈ టి రాంప్రసాద్, పిడి కళావతి ఉపాధ్యాయులు తదితఃరులు పాల్గొన్నారు

# స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థ పటిష్టతకు ప్రత్యేక చర్యలు

## అల్లూరి జిల్లా డీఈవో బ్రహ్మాజీ

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థ పటిష్టత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ తెలిపారు. గురువారం రంపచోడవరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ ఒక్కరోజు ఓరియంటేషన్ శిక్షణా తరగతులకు డీఈవో బ్రహ్మాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థ ద్వారా పాఠశాలల నిర్వహణ పర్యవేక్షణ సులభతరమవుతుందన్నారు. ప్రస్తుతం చేపట్టిన రీ ఆర్గనైజేషన్ లో యూపీ పాఠశాల స్థాయిలో ఉన్న స్కూల్ కాంప్లెక్స్ లను రద్దుచేసి ఆయా కాంప్లెక్స్ ల పరిధిలో గల పాఠశాలలను సమీపంలోని ఉన్నత పాఠశాలల లో ఉన్న స్కూల్ కాంప్లెక్స్ లకు జత చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును సంబంధిత యాప్స్ లో సకాలంలో నమోదు చేసే విధంగా మండల విద్యాశాఖ అధికారులు ,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, సిఆర్పిలు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ జయ ప్రసాద్ ,డిఆర్పి కామరాజు, కృష్ణమూర్తి, రంపచోడవరం, చింతూరు డివిజన్ లో గల మండల విద్యాశాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఏచూరి మృతి సీపీఎం కు తీరని లోటు :

## ఎమ్.వెంకటేశ్వరావు



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-12:** ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సీతారాం ఏచూరి (72) సిపిఎం పార్టీకి పార్టీకి తీరని లోటు అని పెనుగొండ మండల పార్టీ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు-19న అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన సీతారాం ఏచూరి చనిపోవడం బాధాకరం అన్నారు. కామ్రేడ్ ఏచూరి మహా పోరాట యోధుడు, స్వస్థలం కాకినాడ, పూర్తిపేరు ఏచూరి సీతారామారావు అని తెలిపారు. 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి. 1975లో సీపీఎం ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారన్నారు. ఏచూరి ఉమ్మడి ఏపీ మాజీ సీఎస్ మోహన్ కందాకు మేనల్లుడు. ఇంద్రాణి మజుందార్‌తో సీతారాం ఏచూరికి వివాహం జరిగిందన్నారు. ఏచూరికి కూతురు అఖిలా ఏచూరి, కొడుకు ఆశిష్ ఏచూరి కాగా, 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో ఆశిష్ మృతి చెందారన్నారు. ఈ సంతాప సభలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా, పులిదిండి రామారావు, నీలాపు ఆదినారాయణ, నాగిశెట్టి గంగారావు, శీలం యేసు, సిపిఐ పార్టీ నాయకులు సిద్ధబత్తుల పరబ్రహ్మం తదితరులు కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఘనంగా జోహార్లు అర్పించారు.

# పంచాయతీలలో సౌకర్యాలు మెరుగుపర్చాలి..

## - కమిషనర్ కేతన్ గార్గ్






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** నగరాన్ని ఆనుకొని ఉన్న పంచాయితీలలో సౌకర్యాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కేతన్ గార్గ్, శివారు గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసరు తెలియచేసారు. గురువారం సాయంత్రం దివాన్ చెరువు మరియు హుకుంపేట పంచాయితీలలో విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనుల ప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దివాన్ చెరువు పంచాయితీలో కాలువలను పరిశీలించి, మురుగు నీరు పారడానికి అడ్డంకిగా వున్న ఆక్రమణలను వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, కాలువలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని అన్నారు. అలాగే హుకుంపేట పంచాయితీలో కూడా కాలువలను పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేసారు. పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని పంచాయితీ సెక్రటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దివాన్ చెరువు మరియు హుకుంపేట పంచాయితీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు

## సేవా పక్షోత్సవాలు....ఎమ్మెల్యే నల్లమిల్లి...




**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 12** సెప్టెంబర్ 17 వ తేదీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినోత్సవం పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ%శీ% నిర్ణయం తీసుకోవడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సేవా పక్వాడ్ కమిటీ సభ్యులుగా తనతో పాటు జిల్లాలో రెడ్డి పావని పాటిబండ్ల రామకృష్ణ, గుడిసె దేవానంద్ ను నియమించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహించే సేవా పక్షోత్సవాలకు సంబంధించి గురువారం రాత్రి జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి నడ్డాతో జూమ్ వెబినార్ ద్వారా వర్చువల్ సమావేశంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రెడ్డి పావని, పాటిబండ్ల రామకృష్ణ, గుడిసె దేవానంద్లు పాల్గొన్నారు.

# ర్యాపిడో రైడర్స్ సమస్యలు పరిష్కరించాలి

## - పిఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** విపత్కర పరిస్థితిలోనూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తూ, ఆనేకమంది నుండి వివాదాలు చుట్టుముట్టినప్పటికి తామే భరిస్తూ సంస్థ కు ప్రజలకూ వారధి కష్టపడుతున్న మమ్మల్ని సంస్థ చిన్నచూపు చూస్తుందని రాజమండ్రి రాపిడో రైడర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరం వి ఎల్ పురం లో గల స్థానిక రాపిడో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ర్యాపిడో ఉద్యోగుల సంఘం నాయకులు పైడిరాజు, వెంకటేష్ మాట్లాడుతూ మెట్రో నగరాల్లో అమలు చేస్తున్నట్లుగా రాజమండ్రిలో కూడా ర్యాపిడో కమిషన్ 10% తగ్గించాలి అన్నారు. ర్యాపిడో కార్డు రేటు పెంచాలన్నారు. రైడర్స్ అందించిన సేవలపై జీఎస్టీ కట్ చేస్తున్నారని, జిఎస్టీ కంపెనీ భరించాలని డిమాండ్ చేశారు. విజయవాడ, హైదరాబాద్ లో అమలు చేస్తున్న రేట్ కార్డును అమలు చేయాలని కోరారు. ర్యాపిడో రైడర్స్ గంజాయి, బ్లేడ్ బ్యాచ్, మద్యం సేవించే ఖాతాదారులతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వచ్చే ఆదాయంలోనే బండి మెయింటైన్స్ కు తీయాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాపిడోస్ సంస్థ ప్రారంభ దశలో రైడర్స్ కు హెల్మెట్ డ్రెస్ కోడ్ తదితర మెటీరియల్స్ అందించేదని ప్రస్తుతం వాటిని మమ్మల్ని కొనుక్కోవాలని అంటున్నారన్నారు. రాజమండ్రిలో 500 మందికి పైగా ర్యాపిడో రైడర్స్ చాలీచాలని ఆదాయంతో జీవిస్తున్నారని వారి గూడెం వెళ్ళబెట్టారు. తమ పరిస్థితి గమనించి ర్యాపిడో యాజమాన్యం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కలెక్టర్ ప్రశాంతి ల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ర్యాపిడో యాజమాన్యం చిన్నచిన్న తప్పులకే రైడర్స్ ను సస్పెండ్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైడర్స్ పై చేస్తున్న వేధింపులు ఆపాలని కోరారు. ర్యాపిడో సంస్థకు సమయం కేటాయిస్తున్న తమకు పిఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ర్యాపిడో రైడర్స్ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. ఈ నిరసనలో జి. శ్రీధర్, టి శ్రీకాంత్, హర్ష, నాగరాజు, ఓమ్ శేషాద్రి, తరుణ్, వీర్రాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** ఏజెన్సీలోని గిరిజన మత్స్య రైతులను ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం రంపచోడవరం మండలం పందిరి మామిడి జంక్షన్లోని కృషి విజ్ఞాన కేంద్రంలో గిరిజన మత్స్య రైతులకు చేప పిల్లలు పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన చేపల పెంపకం రైతులను శాస్త్రవేత్తలు ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి మత్స్య సంపద అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏడు మండలాల్లోని 100 మంది రైతులకు 100 ఎకరాలలో గిరిజన రైతులు చేపలు పెంచే విధంగా ఒక్కొక్క చేప పిల్ల రెండు రూపాయలు చొప్పున రైతులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం గిరిజన రైతుల కోసం రెండు లక్షల చేప పిల్లలు రైతులకు పంపిణీ చేయుటకు సిద్ధం చేయడం జరిగిందని అదేవిధంగా వచ్చే సంవత్సరం 5 లక్షల చేప పిల్లలు పెంచి రైతులకు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని రైతులు పెంచిన చేపలను ఇతర ప్రాంతాలకు పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని చేపలు రొయ్యలు రైతులు పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ లలిత కామేశ్వరి మాట్లాడుతూ గిరిజన రైతులకు చేప పిల్లలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. చేపలు పెంచే రైతులకు సైంటిస్టుల ద్వారా ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ చేపల రైతులందరికీ ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. చేప పిల్లల పెంపకం గిరిజన రైతులందరూ శ్రద్ధగా చేప పిల్లల పెంచి మంచి ఆదాయం వచ్చే విధంగా ఎప్పటికప్పుడు కాపాడుకునే బాధ్యత రైతులపై ఉందని ఆమె అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి రైతులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు కె. వీరాంజనేయులు, ఆదర్శ, ఏడు మండలాలకు సంబంధించిన మత్స్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం.



**అల్లవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 12** కోడూరుపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమలో మండల వ్యవసయాధికారి ఎన్.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ వరి పంటలో ఎలుకల నష్ట తీవ్రత తగ్గించుటకు రైతులందరూ సామూహికంగా ఒకేసారి బ్రోమొడియోలోన్ ఎలుకల మందును ఉపయోగించలని అన్నారు . రైతులకు ఉచితంగా బ్రోమొడియోలోన్ ఎలుకల మందును పంపిణీ చేశారు. ఒక ఎకరాకు విషపు ఎరను తయారు చేయుటకు 4 గ్రాముల బ్రోమొడియోలోన్ మందు , 4గ్రాముల నూనె , మరియు 192 గ్రాముల నూకలు కలిపి విషపు ఎరను తయారు చేయాలన్నారు. ఈ విధంగా తయారు చేసిన విషపు ఎరను 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి ఎలుకల బోరియల్లో పెట్టాలి అన్నారు. రైతులందరూ సామూహికంగా ఒకే సారి ఉపయోగించి ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించి వరిలో అధిక దిగుబడులు సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎ.ఎస్ శంకర ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి జి.నాగేంద్ర, గ్రామ పంచాయితీ గుమాస్తా ఎ.వెంకన్న నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శ్రావణి, సాయిరామ్, ఎమ్. ప్రసాద్, రైతులు పిల్లా లక్ష్మణ్ స్వామి, కొక్కిరిమెట్టి సత్యనారాయణ, నాగ వెంకట స్వామి, వంక వెంకట రమణమూర్తి, వాసంశెట్టి వెర్రిబాబు, నెల్లి రామారావు మొదలగువారు పాల్గన్నారు.

## తర్వాణిపేట గణపతిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ దుర్గారాణి



**మండపేట.పెన్ న్ పవర్.సెప్టెంబర్ 12:**మండపేట: గణపతి నవరాత్రుల సందర్భంగా మండపేట పట్టణం తర్వాణిపేటలో కౌన్సిలర్ గుండు రామతులసి తాతరాజు నెలకొల్పిన వినాయకుణ్ణి మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండు రామ తులసి, తాతరాజు దంపతులు, పీఎంపీ గణపతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద స్కూల్ శానిటేషన్ వర్కర్స్ ధర్నా.





**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 12:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద శానిటేషన్ వర్కర్స్ నినాదాలతో మారు మ్రోగింది . అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా. ఈ ధర్నా ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మావూరి భాస్కర్ రావు, శానిటేషన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శెట్టి కుసుమ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా శానిటేషన్ వర్కర్స్ గా పని చేయుచున్నారని. వీరు పని చేసుకుంటే కానీ ఆరోజు పొట్ట గడవని కుటుంబాల నుంచి వచ్చారని. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని కుటుంబాలు గడవని పరిస్థితిలో ఉన్న వీరికి గత మార్చి నెల నుండి(6 నెలలుగా) వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అని అంతేకాక మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా పిల్లలు తక్కువ ఉన్నారు అన్న వంకతో, రాజకీయ నాయకులు వారి సొంత వారిని వేయించుకుంటాము అనే పేరుతో కొన్నిచోట్ల శానిటేషన్ వర్కర్స్ ని తొలగిస్తున్నారని ఇది చాల దారుణం అని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎవరిని తొలగించమని అన్నారు కానీ క్రింద స్థాయి చోట నాయకులు వీరిని మానసికం గా వేధిస్తున్నారని అన్నారు. ఈ తొలగింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ గా డిమాండ్ చేస్తున్నామ్ అన్నారు. సమస్య పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు అలాగే వారి యొక్క డిమాండ్స్ వెల్లడించారు.

డిమాండ్స్:

1 పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి, ప్రతినెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలి.

2 విధులనుండి తొలగించిన శానిటేషన్ వర్కర్స్ ని వెంటనే జాయిన్ చేసుకోవాలి

3 అక్రమ తొలగింపు లు ఆపాలి .

4 మరుగుదొడ్లు శుభ్రపరచడానికి ఫినాయిల్, చీపురులు, బ్రష్ లు ఇవ్వాలి.

5 యూనిఫామ్ ఇవ్వాలి.

6 ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

7. సిక్ లీవులు కల్పించాలి

ఈ కార్యక్రమం లో స్కూల్ శానిటేషన్ జిల్లా అధ్యక్షురాలు విజయ,జిల్లా నాయకులు దుర్గ, వరలక్ష్మి, మహాలక్ష్మి, గంగాభవాని మరియు కార్మికుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ లో సివిల్ సప్లై సోదాలు



## -10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం, రూ 23వేలు అపరాధ రుసుము

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** రాజమండ్రి నగరంలో (జిజిహెచ్) గవర్నమెంట్ హాస్పిటల్ లో గల క్యాంటీన్లో జరిగిన సోదాలలో 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు 23 వేల రూపాయలు అపరాధ రుసుము వేసినట్లు డిప్యూటీ తహసిల్దార్ సివిల్ సప్లై నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానికుల సమాచారం మేరకు ఈ రైడ్ చేసినట్లు ఆమె తెలిపారు. వారి వద్ద నుండి లభించిన 10 గ్యాస్ సిలిండర్లలో రెండింటి వరకు ఫుల్ గా నింపి ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు లభించేయని మిగతా ఎనిమిది కాళీ సిలిండర్లు లభించాయన్నారు. డొమెస్టిక్ సిలిండర్లు కేవలం గృహపోకరణలకు మాత్రమే వినియోగించుకోవాలని వ్యాపార సంస్థలు ఏమైనాప్పటికీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## వేగేశ్వరపురంలో భారీ అన్న సమారాధన




**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 12:**వేగేశ్వరపురం గ్రామంలో బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వేగేశ్వరపురం గ్రామం నుండి, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారని యూత్ సభ్యులు తెలిపారు.

## ఎల్ఐసి ఉద్యోగుల సంఘం 27వ వార్షిక మహాసభలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** జీవిత బీమా ఉద్యోగుల సంఘం 27వ వార్షిక మహాసభలు సెప్టెంబర్ 21 శనివారం నాడు రాజమండ్రి, మోడల్ కాలనీ ఉద్యోగుల సంఘం భవనంలో జరపనున్నట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుబ్బల రాంబాబు ,ఎం కోదండరామ్ లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఉదయం స్థానిక మోరంపూడి లోని జీవిత బీమా సమస్త ప్రధాన కార్యాలయ ఆవరణలో 27వ వార్షిక మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలలోని 20 శాఖా కార్యాలయాల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. ప్రధాన కార్యదర్శి కోదండరాం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ అధ్యక్ష కార్యదర్శులు %జూ%. సతీష్ ,వీ రవీంద్రనాథ్ లు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలం ఉద్యోగుల సంఘం నాయకునిగా పనిచేసి, నేడు ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా వుంటూ స్వచ్ఛంద పదవీ విరమణ పొందుతున్న గుబ్బల రాంబాబును ఉభయ జిల్లాల ఉద్యోగుల సంఘం తరఫున వీడ్కోలు సభ లో సత్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ఆర్జె మ్యాథ్యూస్ జి శ్రీనివాస్ బత్తుల భరణి తాతేశ్వర్ ఏ. సుబ్బారావు ఎస్ గన్నయ్య ఈశ్వరరావు ఏకే విశ్వనాథ్ బొక్క శ్రీనివాస్ దొరబాబు పట్నాయక్, పి సాయి బాబా రామకృష్ణ పిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య.



**టీ నర్సాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 12:**గ్రామంలోని స్థానిక ఎర్ర చెరువు ఏరియాలో నివాసం ఉండే పరసా అనిల్ కుమార్(26) తండ్రి (లేటు)ఏసు అనే యువకుడు తనకు గల ఆర్థిక ఇబ్బందులు భరించలేక గురువారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని మృతి చెందినట్లు అతను తల్లి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు టీ నర్సాపురం ఎస్ ఐ జ యబాబు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టం అనంతరం వారి కుటుంబసభ్యులకు అందచేశారు.

## ప్రీమియర్ లీగ్ (క్రికెట్) లోగో ఆవిష్కరణ




**పెనుమంట్ర,పెన్ పవర్,సెప్టెంబర్-12:**పెనుగొండ భాష్యం పాఠశాలలో గురువారం భాష్యం ప్రీమియర్ లీగ్ (క్రికెట్ ) లోగో ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఒకప్పటి అంతర్జాతీయ బాస్కెట్ బాల్ ఆటగాడు ప్రస్తుత మన నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి విచ్చేసి, లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను అంతర్జాతీయ బాస్కెట్ బాల్ ప్లేయర్ గా పది బంగారు పతకాలు, మూడు రజిత పథకాలు సాధించిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ పాల్గొని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. తమకు నచ్చిన క్రీడలలో ప్రావీణ్యత పెంచుకుంటూ ఉన్నత స్థానాలను పొందవచ్చని అన్నారు. క్రీడలు ,యోగ మానసిక ఉల్లాసానికి శారీరక ధారుధ్యానికి దోహదపడతాయని అన్నారు. భాష్యం యాజమాన్యం వలె విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి ప్రీమియర్ లీగ్ నిర్వహించడం వలన విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలు పెరిగి భవిష్యత్తులో అంతర్జాతీయ ఆటగాళ్లను చూసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు, భాష్యం జోనల్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ- ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ లో సివిల్ సప్లై సోదాలు

-10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం, రూ 23వేలు అపరాధ రుసుము



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** రాజమండ్రి నగరంలో (జిజిహెచ్) గవర్నమెంట్ హాస్పిటల్ లో గల క్యాంటీన్లో జరిగిన సోదాలలో 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు 23 వేల రూపాయలు అపరాధ రుసుము వేసినట్లు డిప్యూటీ తహసిల్దార్ సివిల్ సప్లై నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానికుల సమాచారం మేరకు ఈ రైడ్ చేసినట్లు ఆమె తెలిపారు. వారి వద్ద నుండి లభించిన 10 గ్యాస్ సిలిండర్లలో రెండింటి వరకు ఫుల్ గా నింపి ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు లభించేయని మిగతా ఎనిమిది కాళీ సిలిండర్లు లభించాయన్నారు. డొమెస్టిక్ సిలిండర్లు కేవలం గృహపోకరణలకు మాత్రమే వినియోగించుకోవాలని వ్యాపార సంస్థలు ఏమైనాప్పటికీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## అవగాహనతో ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం

### ప్రాజెక్ట్ మేనేజర్ డి.దుర్గా భవాని



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 12 :** అవగాహన కలిగి తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎయిడ్స్ మహమ్మారిని అంతం చేయవచ్చని చేంజెస్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ దాసరి దుర్గాభవాని అన్నారు. గురువారం కాకినాడ అర్బన్ సాంబమూర్తి నగర్ హాట్స్పాట్ నందు మీకు తెలుసా..? హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమములో ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గా భవాని మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ? ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు,చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏఆర్టీ మందులు,నాకో యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి విద్యార్థిని లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి, వార్డు ఇంచార్జి గాది శివరామకృష్ణ, డ్వాక్రా ఏస్ ఐ ఓ నాగలక్ష్మి, ఔట్ రిచ్ వర్కర్, లక్ష్మి, సుశీల పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు సత్వరమే కావాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 12:** విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల దృష్ట్యా, ప్రభావిత ప్రాంతాల్లో – పునరుద్ధరణ ప్రయత్నాలకు సాయం చేయడానికి అత్యవసరంగా నైపుణ్యం కలిగిన ఎలక్ట్రిషియన్లు, ప్లం బర్లు అవసరమని బొమ్మూరులోని నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్(నేక్) రీజినల్ డైరెక్టర్ పి.మురళీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ప్లంబింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్కు జరిగిన విస్తారమైన నష్టం భద్రతను నిర్ధారించడానికి, రికవరీని సులభతరం చేయడానికి తక్షణ చర్యలు అవసరమన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలోని అర్హత, అనుభవం కలిగిన ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు అర్జంటుగా కావాలన్నారు. ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లకు ఆధార్కార్డ్, పాన్ కార్డ్, సర్టిఫికెట్/స్కిల్ సర్టిఫికెట్/లేబర్ కార్డ్/ ఈ–శ్రమ్ కార్డ్, పని–రేట్ చాట్ ఆధారంగా రోజువారీ రూ.1000 ఇవ్వడం జరుగుతుందన్నారు. విజయవా డలోని ఆరు ప్రదేశాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉమ్మడి సేవా కేంద్రాల్లో పని చేయాల్సి ఉంటుం దన్నారు. రిజిస్ట్రేషన్ కోసం బొమ్మూరులోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్స్(నేక్)లో ప్లంబర్లు జయలక్ష్మి, ఎలక్ట్రిషియన్లు మహాలక్ష్మిలను కలవాలని రీజినల్ డైరెక్టర్ పి.మురళీ ధర్ తెలిపారు. ఇతర వివరాలకు 9866443303 (జే.రాజు)ను సంప్రదించాలన్నారు.

## టీడీపీ గూటికి శిద్దా..!

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, ప్రకాశం, సెప్టెంబర్ 12:** శిద్దా రాఘవరావు. మాజీ మంత్రి.. ప్రకాశం జిల్లాకు చెందిన బడా గ్రానైట్ వ్యాపారవేత్త. గత కొంత కాలంగా అధికార టీడీపీ లో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అటు వైపు నుంచి సానుకూల స్పందన రాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలుద్దామని ప్రయత్నించినా కూడా కుదర్లేదు. అయితే ఇటీవల వరద బాధితులను అదుకునేందుకు శిద్దా రాఘవరావు ముందుకు వచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు విరాళాన్ని ప్రకటించారు. సీఎంఆర్ఎఫ్ విరాళం పేరుతో చంద్రబాబును కలిసి శిద్దా.. అదే మంచి సమయమని భావించి తన మనసులో ఉన్న మాట బయటపెట్టేశారట.శిద్దాపై బాబుకు సైతం ఎటువంటి వ్యతిరేకత లేకపోవడంతో.. టీడీపీలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఇన్సైడ్ టాక్ నడుస్తోంది.

శిద్దా రాఘవరావు త్వరలోనే టీడీపీ గూటికి చేరబోతున్నారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. గ్రానైట్ వ్యాపారిగా స్థిరపడిన శిద్దా రాఘవరావు రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే మొదలైంది. 1999లో టీడీపీలో చేరి వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన.. 2007లో అదే పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. అందరినీ కలుపుకొనిపోతూ అజాతశత్రువు గా పేరు తెచ్చుకున్న శిద్దా.. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం నుంచి తొలిసారి శాసనసభ్యునిగా ఎన్నిక అవ్వడమే కాకుండా చంద్రబాబు మంత్రిమండలిలో చోటు దక్కించుకోగలిగారు.శిద్దా రాఘవరావు కుటుంబానికి చీమకుర్తి మండలం బూదవాడ గ్రామంలో గ్రానైట్ క్వారీలతో పాటు ఫ్యాక్టరీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీలో గతంలో అధికారం ఉన్నప్పుడు కీలకంగా వ్యవహించిన శిద్దా రాఘవరావు ఒకదశలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత విశ్వాస పాత్రుడిగా వ్యవహరించారు. 2014కి ముందు పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు వెంటే ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో అనూహ్యంగా శిద్దా రాఘవరావు అసెంబ్లీకి బదులుగా ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేశారు. ప్రత్యర్థి అయిన మాగుంట శ్రీనివాసులురెడ్డి చెతిలో ఒడిపోయారు.2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతల వ్యాపారాలను టార్గెట్ చేసింది .. అందులో భాగంగా శిద్దా రాఘవరావు గ్రానెట్ క్వారీలపై పోకస్ పెట్టింది. ఆ క్వారీల్లో అక్రమాలు జరిగాయంటూ 400 కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం ఫైన్ విధించింది. దాంతో క్వారీలు ముతపడే స్థితికి రావడంతో ఆయన ఆర్థిక లావదేవీలు ఒక్కసారిగా స్తంభించాయి. ఇక చేసేదేమీ లేక తప్పని పరిస్థితిలలో ఆయన వైసీపీ కండువ కప్పుకున్నారు.మొన్నటి ఎన్నికల్లో సిద్దా దర్శి వైసీపీ టికెట్ ఆశించినప్పటికీ జగన్ నిరాకరించారు. అప్పటి నుంచే ఆయన ఆ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. ఆ క్రమంలో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల ముందు ఆయన దర్శి టీడీపీ టికెట్ కోసం విఫలయత్నం చేశారంటారు. అప్పటి నుంచి టీడీపీలో చేరడానికి విశ్వ ప్రయాత్నాలు చెస్తున్నా ఫలించలేదు. చంద్రబాబు నుంచి పాజిటివ్ సిగ్నల్స్ రాకపోవడంతో శిద్దా పొలిటికల్ కెరీర్ సందిగ్ధంలో పడ్డట్లు కనిపించింది.టీడీపీలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడిగా పలు కీలక పదవులు నిర్వహించిన శిద్దాకు చంద్రబాబు సముచిత ఇచ్చారు. 2014 ఎన్నికల్లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ మంత్రిని చేశారు. నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా కూడా బాధ్యతలు కట్టబెట్టారు. అంత ప్రయారిటీ ఇస్తే కష్ట సమయంలో పార్టీకి కార్యకర్తలకు అండగా ఉండకుండా వైసీపీలోకి వెళ్ళటంపై బాబు అగ్రహం వ్యక్తం చేశారంటారు. ఆ కోపంతో వైసీపీకి రాజీనామా చేశాక ఆయనకు సీఎం అపాయింట్మెంట్ ఇవ్వలేదంట.ఇన్ని రోజులకు సీఎం సహాయనిధికి విరాళం రూపంలో ఆయన చంద్రబాబును కలవగలిగారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు విరాళాన్ని సిఎం చంద్రబాబుకి అందించారు. ఆ కాస్త టైంలోనే కాగల కార్యం చక్కబెట్టేశారంట. సార్ తప్పుయింది.. సారీ.. అన్న ఒక డైలాగ్తో శిద్దాకు చంద్రబాబు ఆశీస్సులు లభించాయని ఆయన సన్నిహితులు చెప్తున్నారు. టీడీపీలో చేరడానికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని శిద్దా అనచరులు తెగ సంబరాలు చేసుకుంటున్నారు. శిద్దా టీడీపీలో రీఎంట్రీకి సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కీరోల్ పోషించారంట. మొత్తానికి మంచి మూహూర్తం చూసుకుని శిద్దా పసుపు కండువా కప్పుకోవడం ఖాయమైందంటున్నారు.సిద్దా రాఘవరావు వైసీపీలో చేరాక దర్శి టీడీపీకి పెద్ద దిక్కు లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో చివరి నిముషంలో వరకు అక్కడ కేండెట్ ఎవరో చంద్రబాబు నిర్ణయించలేకపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆఖరికి పక్క జిల్లా నరసరావుపేట నుంచి ప్రస్తుత మంత్రి గొట్టిపాటి రవి సోదరి గొట్టిపాటి లక్ష్మిని ఇంపోర్ట్ చేసుకోవాల్సి వచ్చింది. అయినా దర్శిలో టీడీపీ స్వల్ప తేడాతో ఓటమి పాలైంది.. ఈ పరిస్థితికి కారణమైన శిద్దాపై దర్శి తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన తిరిగి పార్టీలోకి వస్తున్నారన్న ప్రచారంతో వారు మరింత రగిలిపోతున్నారు. మరి దర్శిలో పరిస్థితులను శిద్దా ఎలా చక్క దిద్దుకుంటారో చూడాలి.

# కేశవరంలో తీరనున్న రైల్వే గేట్ ట్రాఫిక్ సమస్య.

### రైల్వే శాఖ ఇంజనీర్లతో కలిసి ఆర్ఓబి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు.



**మండపేట. పెన్ పవర్.సెప్టెంబర్ 12:** మండపేట : నిత్యం రద్దీగా ఉండే మండపేట మండలం కేశవరం , జెడ్. మేడపాడు రైల్వే గేట్లు వద్ద రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి రైల్వే శాఖ ముందుకు వచ్చిందని , ప్రజలకు ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత త్వరలో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కేశవరం , జెడ్. మేడపాడు రైల్వే గేట్లు వద్ద రైల్వే ఇంజనీర్లు , రెవిన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థలాలను పరిశీలించారు. కేశవరం రైల్వే గేట్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సమీప గ్రామాల్లోని ప్రజలు వాహనదారులు గత దశాబ్ద కాలం నుండి ఎదురుచూస్తున్నారు. వారి కల త్వరలో నెరవేర పోతుంది. గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో రెండు మూడుసార్లు అధికారులు ప్రజా ప్రతినిధులు వచ్చి చూసి వెళ్లడం జరిగింది కానీ ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. ఈ దశలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కేశవరం వద్ద రైల్వే ఫ్లవర్ బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకతను మరోసారి రాజమండ్రి , అమలాపురం పార్లమెంట్ సభ్యులు దృష్టికి కేంద్రంలోనూ రాష్ట్రంలో ఎన్డీఏ గవర్నమెంట్ అధికారంలో ఉండడంతో యారోబీల నిర్మాణానికి త్వరగా అడుగులు పడతాయని అందరూ భావిస్తున్నారు. ఈ దశలో గురువారం రైల్వే జె ఈ లు సుందర్ సెన్, షాజన్, త్రినాధ్, జెడ్ మేడపాడు , కేశవరం రావడం జరిగింది. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్ మండపేట తాసిల్దారు తేజేశ్వరరావు తదితరులు గ్రామస్తులతో ఆర్ఓబిల నిర్మాణం పై చర్చించారు. ఎవరికి ఇబ్బంది లేకుండా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి చర్యలు చేపట్టారు. కేశవరం , జెడ్ మేడపాడు గేట్లుతో పాటు పరిసర ప్రాంతాలను రైల్వే ఇంజనీర్లు ఎమ్మెల్యే ఆర్డీవో పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేశవరం వద్ద రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో ఆ ప్రతిపాదనలు వెనక్కి వెళ్ళాయన్నారు. నేడు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి , అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదర్ తో కలిసి బ్రిడ్జి నిర్మాణాన్ని వివరించగా రైల్వే అధికారులతో దీనిపై చర్చించి వెంటనే చర్యలు తీసుకున్నారని తెలిపారు. కేశవరంలో ఇప్పుడు వున్న రైల్ గేటు కు కొంత దూరంలో కొత్త అర్ ఓ బి నిర్మించడానికి ఆలోచన చేశారు. గనీపోతూ రాజు ఆలయం వరకు ఫ్లై ఓవర్ వుంటుంది.దీనికి గాను సుమారు 7 ఎకరాలు భూమి అవసరం అవుతుందని తెలిపారు.అలాగే గ్రామంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి బ్రిడ్జి నిర్మాణానికి ప్లాన్ రూపొందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఆర్ ఓ బి నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరుగుతుందని వివరించారు. అలాగే ఆర్డీవో సుధాసాగర్ మాట్లాడుతూ ' టి ' ఆకారంలో ఆర్ఓబి నిర్మాణం జరుగుతుందన్నారు ప్రభుత్వ పోరంబోకు ప్రభుత్వ స్థలాలతో పాటు కొంత జరాయితీ భూమి బ్రిడ్జి నిర్మాణానికి అవసరమవుతుందని గ్రామస్తులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండపేట తాసిల్దార్ తేజేశ్వరరావు కేశవరం , జెడ్. మేడపాడు గ్రామాల సర్పంచ్లు పెదపాటి సత్యనారాయణ , కంచర్ల చంద్రశేఖర్ డివిజనల్ పంచాయతీ అధికారి , ఐదంరాజు , ఎలక్ట్రికల్ , దేవదాయ శాఖ అధికారులు , గ్రామాల్లోని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### నగరపాలక అధికారులతో కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 12 :** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ ఆంధ్రా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు చేపట్టే స్వచ్చతా హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో కాకినాడ నగరం క్లీన్ అండ్ గ్రీన్గా మారాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. గురువారం సాయంత్రం కమిషనర్ అదనపు కమిషనర్ టీకే సుధాకర్, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ తదితర విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. స్వచ్చతా హి సేవ కార్యక్రమంలో చెత్త నిల్వ లేకుండా చూడడం, చెత్త నుంచి సంపద సృష్టి, మురుగు కాల్వలను శుభ్రపరచడం, సిల్ట్ తొలగింపు, పారిశుధ్య కార్మికులకు అవార్డుల ప్రదానం వంటి కార్యక్రమాల నిర్వహణకు కార్యచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. స్వచ్చతాకీ భాగీధారి, సంపూర్ణ స్వచ్చతా, సఫాయి మిత్ర సురక్ష వంటి కీలక అంశాల ఆధారంగా నిర్వహించాలని తెలిపారు. స్వచ్చతా కీ భాగీధారిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని, పరిశుభ్రతపై ర్యాలీలు చేపట్టాలని సూచించారు. సుమారు 15 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్ని కాకినాడను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కమిషనర్ భావన పిలుపునిచ్చారు.

# అపార్ట్ మెంట్ లో ఎలక్ట్రికల్ వైర్ దొంగలు అరెస్ట్





**- 240 కేజీలు రాగి వైర్ స్వాధీనం**

**లా అండ్ ఆర్డర్ సీఐ వి.దుర్గారావు, ఎన్.డి.పి. ఎస్.సి.ఐ రాంబాబు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 12:** నూతనంగా అపార్ట్ మెంట్, భవనాలు నిర్మాణాలు చేపట్టే బిల్డర్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాచ్ మెన్ మరియు సీసీ కెమెరా నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని రాజమహేంద్రవరం రెండవ పట్టణ సిఐ వి దుర్గారావు, ఎన్.డి.పి.ఎస్ సిఐ రాంబాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, సౌత్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఎస్. భవ్య కిశోర్ ఆదేశాల ప్రకారం రాజమహేంద్రవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్తగా నిర్మాణం లో ఉన్న అపార్ట్ మెంట్ల ను టార్గెట్ చేస్తూ నూతన భవన సముదాయంలో సీలింగ్ అనంతరం ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రికల్ వైర్లను రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఈ మధ్య కాలంలో వచ్చిన సమాచారం వరకు క్రైమ్ పార్టీ పి.సీ 621 కే ప్రదీప్ కుమార్ మరియు పి.సి 1439 ఎస్ వీరబాబు లచే ప్రత్యేక నిఘా పెట్టగా గురువారం మద్యాహ్నం 3.00 గం.కు రాజమహేంద్రవరం – అవ రోడ్ లో గల కార్ మేమో షెడ్ వద్ద ఆ ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేసిన మణికంఠ రాజు, కుక్కల చిన్ని, కుసుమ శశాంత్ అలియాస్ మున్న లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 240 కేజీలు రాగి స్వాధీనం చేసుకున్న మన్నారు. వారిపై క్రైమ్ నెంబర్ 159/2024 యు/ఎస్ 303(2)బి ఎన్ ఎస్ (379 ఐ పి సి) వేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరితో పాటుగా దొంగతనానికి పాల్పడిన షేక్ కరీం, సారిక రోహిత్, బొల్లం కల శ్రీనివాస్, గుంజే వెంకటేష్ ఇప్పటికే గంజాయి కేసులో అరెస్ట్ అయ్యి జైలు లో శిక్ష అన్వేస్తున్నాడని, కోటిలింగాల పేట కు చెందిన మోత శ్రీరామ్ అలియాస్ బబ్లూ పరారిలో ఉన్నట్లు తెలియ చేసారు. ఈ కేసుతో పాటుగా రాజమహేంద్రవరం 2వ పట్టణ మరియు ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్ లకు అపార్ట్ మెంట్ కు సంబంధించి 20 కేజీల రాగి వైర్ ను సిజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెచ్ సీ 2296 ఎస్ రాజ శేఖర్, క్రైమ్ పి సి 521 %ఖ%.ప్రదీప్ కుమార్, క్రైమ్ పి సి 1439 ఎస్ వీరబాబు,పీ సి 1231 షేక్ .కరీం బాష లను అభినందించారు. జన సంచారం లేని ప్రదేశాలలో అనుమానస్పదంగా ఎవరైనా సంచరించినట్లు కనిపిస్తే 100, 112 పోలీసు హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియపరచాలని కోరారు. వారి వివరాలు గోపిక ఉంచబడతాయన్నారు.

## వరద బాధితులకు ప్యాకేజీ కసరత్తు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ గుంటూరు, సెప్టెంబర్ 12:** విజయవాడ వరదల్లో నీట మునిగిన ఇళ్ల బాధితుల కోసం ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి నష్టం అంచనా వేస్తున్నారు నష్టం అంచనాలు పూర్తయిన తర్వాత బాధితుల ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు.ఎంత ఎంత పరిహారం ఇవ్వాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు.నీట మునిగిన ఇళ్ల విషయంలో ప్రభుత్వం మరింత ఉదారంగా ఉండాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అలాంటి ఇళ్లకు కనీస పరిహారంగా రూ. పాతిక వేల రూపాయలు ఇవ్వాలన్న ఆలోచనలో ఉంది. అలాగే ఆ ఇంట్లో ధ్వంసమైన ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల రిపేర్ల కోసం కూడాకొంత మంది పరిహారం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది. ఇక పూర్తికా కాకపోయినా కొంత మొత్తంలో నీరు వచ్చిన ఇళ్లకు కూడా రూ. పది వేల చొప్పున పరిహారం ఇచ్చే అవకాశం ఉంది. రిపేర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బైకులు వంటి వాటి కోసం అదనపు పరిహారం చెల్లించేందుకు కసరత్తు చేస్తోంది. బుడమేరు ముంపు కారణంగా వచ్చిన వరదలతో సింగ్ నగర్ తో పాటు ఆ చుట్టుపక్క ప్రాంతాలన్ని తీవ్రంగా ప్రభావితమయ్యాయి. పల్లపు ప్రాంతాల్లో మొదటి అంతస్తు వరకూ నీరు వచ్చాయి. ఈ కారణగా ఎవరూ తమ ఇళ్లల్లో ఉండలేకపోయారు. అలాగే విలువైన వస్తువుల్నికూడా తీసుకెళ్లలేకపోయారు నీట మునిగి బైకులు ఎందుకు పనికి రాకుండా పోయాయి. చాలా మందికి ద్విచక్ర వాహనం ఉపాధి కి కీలకం. అందుకే ప్రభుత్వం వాహనాల రిపేర్లకు.. ప్రత్యేక పరిహారం ఇవ్వాలనుకుంటోంది. ఇక ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. పంట నష్టంపై అంచనాలు వేస్తున్నారు. మిగతా పరిహారంతో పాటు పంటలకు కూడా పరిహారంజమ చేయనున్నారు. గతంలో ఇచ్చే దాని కన్నా ఎక్కువ పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. వరదల వల్ల జరిగిన పంట నష్టానికి సంబంధించిన వివరాలను.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపారు. డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చే నిధులతో పరిహారం జమ చేసే అవకాశం ఉంది.

## విశాఖ నుంచి మరిన్ని సర్వీసులు

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్టణం, సెప్టెంబర్ 12:** విశాఖపట్నం విమానాశ్రయం నుంచి మరో నాలుగు కొత్త సర్వీసులు నడవనున్నాయి. ఇండిగో ఎయిర్లైన్స్ వైజాగ్ నుంచి నాలుగు విమాన సర్వీసులను నడపనుంది. ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ కృషి వల ఇండిగో ఎయిర్లైన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. నాలుగు సర్వీసులలో ఒకదాన్ని ఈ నెలలోనే ప్రారంభించనున్నారు. మిగతా మూడు సర్వీసులను అక్టోబర్ నెలలో ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 21న ఉదయం 9 గంటలకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్కు కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుంది. అలాగే అక్టోబర్ 27న విశాఖ–విజయవాడ, విశాఖ– హైదరాబాద్ సర్వీస్ ప్రారంభం కానుంది. విశాఖపట్నం– విజయవాడ మధ్య ప్రారంభమయ్యే సర్వీసు ఉదయం 9 గంటల 15 నిమిషాలకు స్టార్ట్ కానుంది.ఇక వైజాగ్– హైదరాబాద్ మధ్య అక్టోబర్ 27న ప్రారంభమయ్యే సర్వీసు మధ్యాహ్నం ఒంటి గంటకు విశాఖ విమానాశ్రయం నుంచి బయల్దేరనుందని అధికారులు తెలిపారు. వీటితో పాటుగా విశాఖపట్నం– అహ్మదాబాద్ మధ్య వారానికి మూడు రోజులపాటు కొత్త సర్వీసును కూడా అక్టోబర్ నెలలో ప్రారంభించనున్నారు. ఇక అధికారుల నిర్ణయం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నుంచి విజయవాడకు, హైదరాబాద్ మధ్య నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. ఈ క్రమంలోనే విశాఖ నుంచి నూతన సర్వీసులు ప్రారంభించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు విశాఖపట్నం విమానాశ్రయంలో ఇటీవలే నూతన సేవలు సైతం అందుబాటులోకి వచ్చాయి.